VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

విశాలాంధ్ర

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 203

సంపుటి 11] విజయవాడ * 5 డిసెంబరు 1961 మంగళవారం * [సంచిక 339

'విశాలాంధ్ర' పత్రిక
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు ..	7 00 ...	7 75
ఒక మాసం	2 40 ...	2 60

భారత - చైనా సరిహద్దు వివాదంపై లోక్ సభ చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 4

భారత చైనా సరిహద్దు వివాదంపై లోక్ సభలో చర్చ ప్రారంభిస్తూ జనసంఘ సభ్యుడు వాజపేయి, చైనాతో భారత దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకోవాలన్నారు. చర్చకు ప్రధాని నెహ్రూ మంగళవారం సాయం సమాధాన మిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామోద్యోగుల వంశపారంపర్య హక్కులు రద్దు

సుప్రీంకోర్టుతీర్పును రాష్ట్రంలో వర్తింపజేస్తున్నట్లు శాసనసభలో ఉపముఖ్యమంత్రి ప్రకటన

వేతనాల సంఘం నివేదికను ప్రభుత్వం పరిశీలించుతున్నదని వెల్లడి

(విశాలాంధ్ర' విలేకరి)

హైద్రాబాద్, డిసెంబరు 4

గ్రామోద్యోగుల వంశపారంపర్య హక్కును రద్దు చేస్తూ సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు భారత దేశానికి అంతకు వర్తిస్తుందనీ, అందువేత ఆంధ్ర ప్రదేశ్‌లోకూడా ఈ తీర్పు వర్తింపజేయబడుతుందని ఉపముఖ్య మంత్రి శ్రీ కె వి రంగారెడ్డి నేడు ప్రదేశ్ శాసనసభలో తెలియజేశారు. ఈహక్కును పునరుద్ధరించడానికి రాజ్యాంగ చట్టాన్ని సవరించాలని కేంద్రానికి తాము సిఫారసు చేయబోవడం లేదని అన్నారు.

ఆయా గ్రామోద్యోగుల వేతనాలను గురించి దర్యాప్తుచేయడానికి వంశపారంపర్య హక్కును రద్దు చేసిన అనంతరం గ్రామ పరిపాలనా వ్యవస్థకు ఒక పథకాన్ని రూపొందించడానికి నియమించిన కమిటీ తన నివేదికను రెండు మూడురోజుల క్రిందటసమర్పించిందనీ, పరిశీలనా సంతరం దీనిని సభకు అందజేస్తామనీ మంత్రి శ్రీ పొట్టి శ్రీ స్వర్ణ వేమయ్య, శ్రీ బాబిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ బసవపున్నయ్య గార్ల ప్రశ్నకు మంత్రి సమాధానం యిస్తూ యింకా యిలా అన్నారు

"గ్రామోద్యోగుల వేతనాలు, పని పరిస్థితులదర్యాప్తుకు ముగ్గురుసభ్యులతో జూన్ నెలలో ఒక కమిటీని నియమించాము. దానితరువాతమరో ఇద్దరుసభ్యులను అందులో చేర్చాము. ఆ సంఘం తన నివేదికను రెండు మూడు రోజుల క్రితం అందజేసింది. ప్రభుత్వం దీనిని పరిశీలించిన తరువాత సభవారికి అందజేస్తాము"

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య గారు అనుబంధ ప్రశ్న వేస్తూ గ్రామోద్యోగుల వంశపారంపర్య హక్కుతో నిమిత్తం లేకుండానే, వారి జీతాలు చాలా తక్కువగా ఉన్నాయనీ, వాటిని హెచ్చించ వలసిన అవసరం ఉందనీ ప్రభుత్వం గుర్తిస్తుందా? అని అడిగారు. మంత్రి సమాధానం చెబుతూ వేతనాల కమిటీ నివేదికను పరిశీలిస్తున్నామని చెప్పారు.

మరో ఉపప్రశ్నకు జవాబుచెపుతూ ఉపముఖ్యమంత్రి ఇలా అన్నారు

"గ్రామోద్యోగుల వంశపారంపర్య హక్కును రద్దుచేస్తూ సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు భారతదేశానికంతకూ వర్తిస్తుంది. ఈ విధంగా వర్తించకుండా చేయాలంటే రాజ్యాంగ చట్టాన్ని సవరించాలి. వంశపారంపర్య హక్కు పునరుద్ధరించడమంటే తిరోగమించడమే అవుతుంది. గ్రామోద్యోగుల ఎవరైనా మరణిస్తే సుప్రీంకోర్టు తీర్పునుసరించి వారిస్థానానికి వారసులను గాక ప్రభుత్వం ఇతరులను నియమించుతున్నది.

ఈ హక్కులను పునరుద్ధరించడమనేదిగా కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం సిఫారసు చేయజేస్తాం" అని మంత్రి అన్నారు.

మేజర్ గగారిన్ హైద్రాబాద్ సందర్శనం

హైద్రాబాద్, డిసెంబరు 4

మేజర్ యూరీ గగారిన్, ఆయన సతీమణి శ్రీమతి వాలెంటినా గగారిన్ హైదరాబాద్ రావడం సందర్భంగా వారి గౌరవార్థం జరిగే అనేక కార్యక్రమాలపై ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంనుంచి ఒక ప్రత్యేక వార్తా స్రవణీక ప్రసారం చేస్తారు.

ఈ కార్యక్రమం 1961 డిసెంబరు 6 వ తేదీ బుధవారం రాత్రి 9 గం 54 ని లకు హైదరాబాద్ 'ఏ', 'బి' లు రెండింటిమీదా వినవచ్చును.

ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశ తేదీలు మార్పు

విజయవాడ, డిసెంబరు 8

డిసెంబరు 10, 11 తేదీల్లో జరుగవలసిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఈ నెల 19, 20, 21 తేదీల్లో విజయవాడలో జరుగుతుందని సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు నేడు తెలియజేశారు. తేదీలమార్పులను గమనించాలని సభ్యులను ఆయన కోరారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యాలయం డిసెంబరు ఒకటవ తేదీ హైద్రాబాద్ నుండి విజయవాడకు మార్చబడింది. ప్రస్తుతం ఈ కార్యాలయం విజయవాడలో నే వుంటుంది. ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యాలయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపగోరువారు యిక నుండి C/o "విశాలాంధ్ర" కార్యాలయంలో జరపాలనికార్యదర్శి కోరుతున్నారు.



వంద డిపోలు తెరుస్తున్నాం నవంబరు 30 న గవర్నరు వాగ్దానం బియ్యంలేక అనంతపురంలో చౌకడిపోల మూసివేత డిసెంబరు 1 వార్త

క్రిమినల్ లా సవరణ చట్టం తెలంగాణాకు వర్తింపజేసే బిల్లు

ఇప్పుడు తేవడం సిగ్గుచేటని శాసనసభలో శ్రీ సుందరయ్యగారి విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, డిసెంబరు 4

స్వాతంత్ర్యోద్యమాన్ని అణచడానికి బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రభుత్వం 1932 లో చేసిన క్రిమినల్ లా చట్టాన్ని తెలంగాణాకు అనువర్తింపజేస్తూ ఇప్పుడు ఆంధ్ర ప్రభుత్వం ఒక సవరణ బిల్లు తేవడం సిగ్గుచేటైన విషయమని శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు నేడు తీవ్రఆక్షేపణ తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నేడు క్రిమినల్ లా సవరణ బిల్లుపై చర్చ జరిగింది. ఆంధ్ర ప్రాంతంలో అమలులోవున్న ఈచట్టాన్ని తెలంగాణాకు కూడా ఈ సవరణబిల్లు వర్తింపజేస్తుంది.

శ్రీ సుందరయ్యగారు తమ ప్రసంగంలో ఈ 1932 క్రిమినల్ లా చట్టాన్ని బ్రిటిష్ ప్రభుత్వం ఏ పరిస్థితులలో తీసుకొని వచ్చారో తెలిపారు. ఆ నాడు స్వాతంత్ర్య కాంక్షను తీసుకోవడమే ఒక నేరంగా ఎంచి దానిని అరికట్టడంకోసం, గాంధీజీని అరెస్టు చేయడం కోసం దీనిని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ బిల్లును ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టడం చూస్తే అసమంజసానికి తావు ఏర్పడుతున్నదనీ, తెలంగాణా గ్రామాలలో బహిరంగ సభలు జరుపుకోడానికి పోలీసుల అనుమతి కోరవలసిన పరిస్థితి ఉండగా ఈ బిల్లును వర్తింపజేయడం దారుణమని అన్నారు.

బిల్లును నిరసిస్తూ శ్రీ కొండయ్య చౌదరి, శ్రీ దొడ్డా నరసయ్య, శ్రీ బాబిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ వెంకట్రామరాజు మొదలైనవారు మాట్లాడారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చర్చకు సమాధానం చెబుతూ బిల్లును సమర్థించారు. కాస్త ఆలస్యంగా స్వాతంత్ర్యాలు దుర్వినియోగపరుస్తున్న ఈ రోజులలో ఇటువంటి చట్టం అవసరమేనన్నారు. అయినప్పటికీ సభ్యులు తెలిబుచ్చిన అభిప్రాయాల దృష్ట్యా తాను ఈ విషయాన్ని ఇతర మంత్రులతో సంప్రతించి ఏ విషయమూ రేపు చెబుతానన్నారు. ఈ బిల్లును ఎకాయెకాలో జేర్చేటప్పుడు తాను లేనని కూడా తెలిపారు.

కర్షకసంఘ ప్రముఖ నాయకుల అరెస్టు

కార్యదర్శి శ్రీ కనారన్, ఉపాధ్యక్షుడు శ్రీ మాధవన్ వివిధజిల్లా కార్యదర్శులతోసహా

తిరువనంతపురం, డిసెంబరు 4

కేరళ కర్షకసంఘ ప్రముఖ నాయకులను, కార్యకర్తలను రాష్ట్రమంతటా నేడు పోలీసులు అరెస్టు చేసినట్లు పోలీసు అధికారి నేడిక్కడ తెలియజేశారు.

అనేకచోట్ల కలెక్టరు కార్యాలయాలవద్ద పికెటింగ్‌ను ప్రోత్సహించుకున్న వారినికూడ పోలీసులు అరెస్టు చేశారని పోలీసు అధికారి తెల్లడించారు.

నేటి ఉదయం అరెస్టు కాబడ్డవారిలో కర్షక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పి ఆర్ మాధవన్‌ఎన్లో, తిరువనంతపురం జిల్లా కర్షక సంఘం కార్యదర్శి శ్రీ పి జి బేలాయుధన్ నాయర్, మాజీ శాసనసభ్యుడు శ్రీ పదాకరన్ గార్లున్నారు.

కేరళ కర్షకసంఘం కార్యదర్శి శ్రీ పి హెచ్ కబీర్‌ను పోలీసులు నేడు అరెస్టుచేశారని ఇక్కడ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం తెలియజేసింది. అలాగే కొట్టాయం, త్రిచూర్, కోజికోడ్ జిల్లాలోనుండి కొంతమంది కార్యకర్తలనుకూడ అరెస్టుచేసినట్లు పార్టీ కార్యాలయం తెలియజేసింది.

"రక్షణ" చర్య అనే పాతపైన కోజికోడ్ జిల్లా కర్షక సంఘం కార్యదర్శి శ్రీ భరుణ్ని మాస్టర్‌ను, మరో కేపాక్ నాయకుడు చంద్రశేఖర మేనన్‌ను పోలీసులు నిర్బంధంలో పెట్టారు.

అదే పాతపైన కొట్టాయంజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కె టి జాకబ్, మరికొందరు ప్రముఖకార్యకర్తలను నేడు పోలీసులు అరెస్టు చేశారు.

తిరువనంతపురం కలెక్టరు కార్యాలయం వద్ద రెండు దళాలుగా రెండు ముఖద్వారాలవద్ద పికెటింగ్ చేస్తున్న 21మంది కిసాన్ వలంటీర్లను పోలీసులు అరెస్టు చేయకుండా వెళ్ళిపోయారు.

క్విలన్ కలెక్టరు కార్యాలయం వద్ద పికెటింగ్ చేస్తున్న 15 మంది వలంటీర్లను నేడు అరెస్టు చేశారు. ఈ దళానికి రాష్ట్ర శాసనసభ్యుడు శ్రీ పి పి అడిచన్ నాయకత్వం వహించారు.

మహిళల సాహసం

త్రిచూర్ కలెక్టరు కార్యాలయం వద్ద పికెటింగ్‌లో నేడు మొట్టమొదటి సారిగా మహిళలు పాల్గొన్నారు. మహిళలు తమ చంటిబిడ్డలను వంగనిడుకొనివచ్చి నిరోధితంగా రైతుల వ్యాయామైన కోర్కెల సాధనకై పికెటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంలో 51 మంది స్త్రీలను పోలీసు స్టేషన్‌కు పోలీసులుతీసుకొని వెళ్ళారు. మరో 54 మంది పురుషవలంటీర్లను కూడ పోలీసులు అక్కడ నుండి బలవంతంగా వెళ్ళగొట్టారు.

త్రిచూర్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సి జనార్దనన్‌తోసహా నిరసనకు ప్రముఖ నాయకులను పోలీసులు నేడు త్రిచూర్‌లో అరెస్టు చేశారు.

ఎర్నాకులం కలెక్టరు కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద పికెటింగ్ చేస్తున్న 18 మంది కిసాన్ వలంటీర్లను పోలీసులు అరెస్టు చేశారు.

అలాగే కొట్టాయం జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద పికెటింగ్ చేస్తున్న మరో 18 మందిని కూడా అరెస్టు చేశారు.

కోజికోడ్ తాలూకా ఆఫీసువద్ద పికెటింగ్ చేస్తున్న మరో 7 గురినికూడ అరెస్టు చేశారు.

కలకత్తాలో గగారిన్

కలకత్తా, డిసెంబరు 4

మేజర్ గగారిన్ నేటి ఉదయం కలకత్తాకు రాగానే దమ్ దమ్ విమానాశ్రయంలో అయనకు కలకత్తా పౌరులు ఘనస్వాగతమిచ్చారు.

కలకత్తాలో గగారిన్ రెండు రోజుల పాటు గడుపుతారు.

గగారిన్ దంపతులకు పశ్చిమ బెంగాల్ విద్యాశాఖామంత్రి శ్రీ రాయ్ హరీంద్రనాథ్ చౌధురీ, రాష్ట్రప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, తూర్పు యూరప్ దేశాల దౌత్య వ్యాపార ప్రతినిధులు స్వాగతమిచ్చారు.

బొంబాయిలో రెండురోజుల గడిపిన అనంతరం గగారిన్ దంపతులు నేడిక్కడికి వచ్చారు.

బొంబాయి విమానాశ్రయంలో గగారిన్‌కు పలువురు ప్రముఖులు ఘనమైన వీడ్కోలు విచ్చారు. పూలమాలలతో అయనను సత్కరించారు.

రష్యా-చైనాల మైత్రి అవిచ్ఛిన్నం

చైనా మహత్తర విజయాలను ప్రస్తుతిస్తూ రష్యానాయకుల సందేశం

హాంకాంగ్, డిసెంబరు 3

సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ చైనా రిపబ్లిక్ నాయకులకొక సందేశం పంపుతూ, సోవియట్ - చైనాలమధ్యనున్న శాశ్వతమైన, అవిచ్ఛిన్నమైన స్నేహాన్ని ప్రస్తుతించారని నవచైనా వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

హాంకాంగ్, డిసెంబరు 3

సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ చైనా రిపబ్లిక్ నాయకులకొక సందేశం పంపుతూ, సోవియట్ - చైనాలమధ్య శాశ్వతమైన అవిచ్ఛిన్నమైన స్నేహాన్ని ప్రస్తుతించారని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఈ సందేశంపై సోవియట్ అధ్యక్షులు బ్రెజ్నేవ్ కూడా సంతకం పెట్టారు.

అందులో యింకా యిలా వుంది

"సోదర చైనా ప్రజలు సాధిస్తున్న మహోజ్జ్వల విజయాలను, అధ్యక్షులు మావో జేటుంగ్ నాయకత్వాన వున్న చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ నాయకత్వాన చైనా ప్రజలు తమ మాతృదేశాన్ని శక్తివంతమైన సోషలిస్టు దేశంగా రూపొందించడానికి జరుపుతున్న నిస్స్వార్థ పోరాటాన్ని సోవియట్ ప్రజలు శ్రద్ధాసక్తులతో తిలకిస్తున్నారు. అదిసోషలిస్టు మహా శిబిర బద్ధత మరింత సుస్థిరం కావడానికి, ఉభయ దేశాల మధ్య మైత్రి మరింత బలోపేతం కాగలదు"

బోల్షివిక్ విప్లవ 44 వ వార్షికోత్సవ సందర్భంలో చైనా నాయకులు పంపిన సందేశానికి జవాబుగా క్రుశ్చేవ్ - బ్రెజ్నేవ్‌లు ఈ లేఖ వ్రాశారు.

కాంగ్రెసు ఎన్నికల ప్రచారానికై ప్రభుత్వ యంత్రాంగం

రాజాజీ విమర్శ

అమృతసర్, డిసెంబరు 3

తన ఎన్నికల ప్రచారానికై ప్రభుత్వ యంత్రాంగాన్ని కాంగ్రెసు ఉపయోగించుకొంటున్నదని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి నేడిక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ విమర్శించారు.

అధికారానికి రాజీనామాలనిచ్చి ఎన్నికల్లో పోటీ చేయవలసిందిగా కూడ కాంగ్రెసుకు శ్రీ రాజాజీ సవాల్ చేశారు.

రాజాజీ పక్కనే నేడికపైన అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ కూడ ఉన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెసును అధికారం నుండి దించడం నేడు అత్యంత అవసరమని, తక్షణ కర్తవ్యమని రాజాజీ చెప్పారు.

"నేతలంతా ప్రతిచోట అయోమయం, గందరగోళం ఏర్పడింది. నిత్యావసరాల వస్తువుల ధరలు పెరిగిపోయాయి. మా పార్టీ అధికారానికి వస్తే వ్యాపార, వాణిజ్యాలపైవున్న కంట్రోళ్ళను ఎత్తివేస్తాము.

పరిశ్రమలు జాతీయం చేయడం తగదు. సహకార, సమష్టి వ్యవసాయ పద్ధతులు పనికిరావు. స్వైచ్ఛేటు వ్యాపారానికి కాంగ్రెసు రాజ్యంలో స్వేచ్ఛ లేకుండా పోయింది" అని కూడ రాజాజీ అన్నారు.

అమలు జరగని భూసంస్కరణల చట్టం

ఆర్. డి. ఓల ద్వారా నోటిఫికేషన్ కూడా కాలేదనిశాసనసభలోఉపముఖ్యమంత్రిఒప్పుకోలు

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, డిసెంబరు 4

భూసంస్కరణలచట్టం అమలు లోకివచ్చినట్లు రెవెన్యూడివిజనల్ ఆఫీసర్లు ఇంకా ప్రకటించడమే జరగలేదని, ఈ చట్టం క్రింద ఇంతవరకు ఏ మాత్రం భూమి కూడా ప్రభుత్వం సేకరించడం జరగలేదని ఉపముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానం యిస్తూ 1961 జూలై 1 వ తేదీ నాటికి ఈ చట్టంక్రింద ఏ మాత్రం భూమిని కూడా సేకరించలేదన్నారు.

ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ ఎల్లసుందరాడ్డి ప్రశ్నకు సమాధానమయిస్తూ చట్టప్రకారం ఆర్ డి ఓ ఈ చట్టాన్ని గురించి ప్రకటన చేయాలనీ, కానీ యింతవరకు ఎక్కడా అటువంటి ప్రకటన కూడా జరగలేదనీ మంత్రి అన్నారు. ఇట్టి ప్రకటనకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

తేలికపాటి పెట్టిన కేంద్ర జాతీయ పరిశ్రమల మంత్రి శ్రీ కె సి రెడ్డి భారతదేశానికి తిరిగి వచ్చారు.

పేద ఆర్థికాభివృద్ధికి జాతీయపరిశ్రమను సాధించడం తప్పనిసరి అని కాశ్మీర్ ప్రధాని బక్షీగులాంమహ్మద్ అన్నారు.

49 లక్షల వ్యయంతో కావలి కనుపూరు కాల్వ తవ్వకం

నాగార్జునసాగర్ రెండవదశతో నిమిత్తం లేకుండానే జరుగుతుందని మంత్రి ప్రకటన

హైద్రాబాద్, డిసెంబరు 3

నాగార్జునసాగర్ రెండవదశతో నిమిత్తం లేకుండానే, కనుపూరు (కావలి) కాల్వ నిర్మాణం సాగుతుందని, ఇప్పటికప్పుడే ఈ కాల్వ, పనికి రు 11 లక్షలవరకూ ఖర్చు అయిందని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ స్వర్ణ వేమయ్య ప్రశ్నకు నేడు శాసనసభలో సమాధానంగా అన్నారు.

కనుపూరు కాల్వకు 1961-62 లో రు 5 లక్షల 28 వేలు, 62-63 లో రు 14లక్షల 75 వేలు ఖర్చుపెడతారని మంత్రి తెలియజేశారు.

రెండు కాల్వలకు కలిపి మొత్తం రు 40లక్షలు అవుతుందనీ ఈ మొత్తం అంతా రైతులుఅప్పుగాయిస్తామని అన్నప్పటికీ, అందుకుసాయచట్టరీత్యాగాని యిబ్బందులున్నాయనీ ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించుతుందని మంత్రి తెలియజేశారు.

నాగార్జునసాగర్ రెండవ దశలో ఉన్న కుడి కాల్వతో సంబంధం లేకుండా ఈ రెండు కాల్వలనీ పూర్తి అవుతుందని మంత్రి అన్నారు.

డామన్ సమీపంలో పోర్చుగీసు యుద్ధ నౌకలు:

వెయ్యిమందికి పైగా సైనికుల మోహరింపు

సూరత్, డిసెంబరు 4

వెయ్యిమందికి పైగా సైనికులతో నిండిన రెండు పోర్చుగీసు యుద్ధ నౌకలు డామన్‌కు సమీపంలో అరేబియా సముద్రంలో లంగరు వేసినట్లు నేడిక్కడికి అనధికార వర్గాల ద్వారా వార్తలు వచ్చాయి.

పోర్చుగీసు కలనల్లో ప్రస్తుతమున్న జాతీయ విముక్తి పోరాటం దృష్ట్యా ఏప్రిల్ నుండి జరుగుతున్న చేయబడిన భూమిలిక్కుడు జాగీర్దార్ల దాడులలో ఇప్పటినుండి పనులు చేయడం ప్రారంభించారు. కోతకు సిద్ధంగావున్న తమ పంట భూములపద్ద సైనికులను పోర్చుగీసు ప్రభుత్వం కాపలా పెట్టిందని కూడ అనధికారవర్గాలు తెలియజేశాయి.

పాకిస్తాన్‌లో బెంగాలీ భాషా సమస్య

కరాచీ, డిసెంబరు 3

ముస్లిం లీగ్ కేంద్ర నాయకత్వం ప్రభావం క్రింద సంస్కృత భాష కలిగిన బెంగాలీ ఉపయోగం కూడదని పాకిస్తాన్ కేంద్రమంత్రి జనరల్ మూసాఖాన్ చెప్పారు. తేలికైన పదజాలంతో వున్న ఉర్దూనే ప్రచారం చేయాలని అయన అన్నారు.

గోవా వీరునికి ఆపరేషన్

బొంబాయి, డిసెంబరు 4

భారతీయ నాట్య సంస్కృతి" పైన పోర్చుగీసు ఆక్రమిత అంజదీవ్ తీరమందు కిరాతకులు గత నవంబరు 17 వ తేదీన కాల్పులుజరిపిన సందర్భంలో గాయపడ్డ ఇంజనీరు శ్రీ ఆంథోనీకి చాక్టర్లు నేడిక్కడ అత్యవసర ఆపరేషన్ చేశారు. అయన తల తడి పైభాగ ఉన్న "రక్తపాతనుండు" నుతొలగించడానికై ఆపరేషన్ చేశారు.

గాయాలు తగిలిన నాటినుండి ఆంథోనీ తలనొప్పితో బాధపడుతున్నారు. మూర్ఛ కూడా తన్నిపోవడం ప్రారంభించింది.

ఆపరేషన్ అనంతరం అయనపరిస్థితి మెరుగౌతున్నదని అణుపక్తి అధికారులు చెప్పారు.

ప్లవనామ సంవత్సర
కార్తీక బ॥ ద్వాదశి ఉ 7 33
స్వాతి సా 7.47

విశాలాంధ్ర

మంగళవారం 5-12-1961

రెండు మార్గాలు

14 ఏండ్ల కాంగ్రెసు దుష్పరిపాలనపట్ల ప్రజలలో సర్వేసర్వత్రా అసంతృప్తి వ్యాపించి ఉన్నది ప్రస్తుత ప్రభుత్వ విధానాలలో సమూలమైన మార్పు రావాలని కూడా ప్రజలు వాంఛిస్తున్నారు

అయితే ఈ మార్పు ఏవిధంగా ఉండాలనేది నేటి కింత సమస్య

తటస్థ వైదేశిక నీతిని విసర్జించి ప్రయివేటు పెట్టుబడిదారులకు మరింత స్వేచ్ఛనిచ్చి, లౌకిక రాజ్యాంగ ప్రాతిపదికకు స్వస్తి చెప్పి, ప్రభుత్వ విధానాలను మరింత మితవాదంవైపు మళ్ళించాలనే మార్గం ఒకటి

తటస్థ విధానానికి మరింతపుష్టి నిచ్చి, గుత్త పెట్టుబడిదారులను అదుపులో పెట్టి, సామ్రాజ్యవాద పెట్టుబడులను నిషేధించి, ప్రణాళికలో పేర్కొన్న ఆశయాలను ఖచ్చితంగా అమలుజరిపే విధంగా ప్రభుత్వ విధానాలను అతివాదం వైపు మళ్ళించాలనేదే మరో మార్గం లౌకికరాజ్యాంగ సూత్రాలను ఖచ్చితంగా అమలు జరిపి మైనారిటీలకు తగురక్షణ ఇవ్వటం కూడా ఈ మార్గంలో ఒక ముఖ్యాంశం

ఈ రెండు మార్గాలకు ఉత్తర, దక్షిణ ధ్రువాలంత తేడా ఉంది సాధారణ ఎన్నికల ఫలితంగా ఏ మార్గం విజయం పొందుతుంది అనే అంశంపై దేశభవిష్యత్తే ఆధారపడి ఉంది

'మితవాదశక్తులకు స్వతంత్ర పార్టీ నాయకత్వం వహిస్తున్నది ఇతర అన్నిరకాల శక్తుల మత, అభి [illegible] శక్తులతో సహా (1) ఆంధ్రలో కలసి ఒప్పందాలను చేసుకుంటున్నది

ఒరిస్సాలోని జమీందారులపార్టీ గణతంత్రపరిషత్తు స్వతంత్ర పార్టీతో లీనం కానున్నది

పంజాబ్‌లోని అకాలీదళంతో స్వతంత్ర పార్టీ ఒప్పందం కుదుర్చుకున్నది "కాంగ్రెసును ఓడించేందుకు సాధారణ ఎన్నికలలో పరస్పరం సహకరించుకోవాలని మేము అంగీకరించుకున్నాము"ని మాస్టర్ తారాసింగ్ ప్రకటించారు

జనసంఘంతో రాష్ట్ర ప్రాతిపదికపై ఒప్పందాలకు స్వతంత్ర పార్టీ యత్నిస్తున్నది రాజస్థాన్‌లోనూ, ఆంధ్రలోనూ అట్టి సంభాషణలు జరుగుతున్నట్లు అవి 'ఆశావహంగా' ఉన్నట్లు స్వతంత్ర పార్టీ కేంద్రనాయకత్వానికి సన్నిహితంగా ఉండే వర్గాలవారు ప్రకటిస్తున్నారు

ఈ మితవాద, అభివృద్ధి నిరోధక శక్తుల కూటమి ప్రమాదాన్ని ప్రజలు గుర్తించవలసి ఉంటుంది

స్వతంత్రపార్టీ ఎలాంటి విధానాన్ని అనుసరించదలచుకున్నదో వారి ఎన్నికలప్రణాళికలో స్పష్టం చేయఒడ్డవి, భారతదేశం తటస్థ విధానాన్ని వదలి సైనికకూటములతో సన్నిహితత్వం పెంచుకోవాలని వీరి కోర్కె గోవాపై ప్రభుత్వము ఎట్టి తొందరపాటు' చర్య వేయరాదట ప్రభుత్వమే అన్నిటి కంటే పైన్ 'గుత్తసంస్థ'గా ఉన్నదని కనుక ఆ గుత్తాధికారాన్ని బద్దలు చేయటమే తమలక్ష్యమని వీరు ప్రకటించుకున్నారు కాంగ్రెస్ విధానాల ఫలితంగా అసంతృప్తి చెందిన ప్రజానీకాన్ని ఆకర్షించాలనికై భూమిపై పన్ను రద్దు చేస్తా' మని 'వ్యక్తి స్వేచ్ఛ'కు అవకాశం కల్పిస్తామని ఏవేవో వాగ్దానాలు వీరు చేశారు

ప్రత్యేక రాష్ట్రం కావాలని సిక్కుప్రజలు కోరుతున్న న్యాయమైన వాంఛను, మతపరంగా ప్రాంతపరచి సిక్కు హిందూ అనైక్యతను పెంచి అసలు ప్రత్యేక పంజాబ్‌రాష్ట్రసాధనే అసాధ్యం చేస్తున్నది అకాలీదళం మాస్టర్ తారాసింగ్ నిరశనదీక్షను విరమించి 'ప్రతిజ్ఞా భంగం' చేశాడని ఆరోపించి, ఆయనపై సిక్కుమతగురువులు విధించిన అవమానకరమైన శిక్షలు చూస్తే ఎంతటి మతఛాందసత్వం, సంకుచితత్వం ఈ వర్గాలలో గూడుకట్టుకుని ఉన్నదో స్పష్టమౌతున్నది

హిందూ మతోన్మాదం జనసంఘ రాజకీయాలకు ప్రాతిపదిక హిందూమహాసభకు, జనసంఘానికి పేరులోనేగాని, విధానాలలో తేడాలేదు అలిఘర్ దుర్ఘటనల నవకాశంగా తీసుకొని ఉత్తర ప్రదేశ్‌లోని పెక్కు ప్రాంతాలలో మతకలహాలు రెచ్చకొట్టటంలో జనసంఘ నాయకులు ముఖ్య పాత్ర వహించారు

స్వతంత్ర, అకాలీ, జనసంఘాలు - ఒక కూటమిగా ఏర్పడటం, కాంగ్రెసు ప్రభుత్వ విధానాలను మరింత మితవాదం వైపు మళ్ళించడానికి జరుగుతున్న తీవ్ర ప్రయత్నానికి నిదర్శన

నిజానికి ఈ మితవాద అభివృద్ధి నిరోధకశక్తుల పెరుగుదలకు కాంగ్రెసు ప్రభుత్వ విధానాలే తోడ్పడుతూ పచ్చాయి గుత్త పెట్టుబడిదారులకు ప్రభుత్వం కలిగిస్తున్న సౌకర్యాలు, సామ్రాజ్యవాద పెట్టుబడులపట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న లొంగుబాటు,గుత్తాధికారం తన చేతుల్లో పెట్టుకుని ప్రతి ప్రభుత్వసంస్థనూ ఆవినీతికి ఆశ్రితపక్షపాతానికి అధికార దుర్వినియోగానికి, అలవాలంగా చేసిన కాంగ్రెసు ప్రభుత్వ విధానాలే, మితవాదశక్తుల పెరుగుదలకు కారణం ముస్లిం హిందూమతశక్తులకు కాంగ్రెసు అన్నున్న పరోక్ష ప్రోత్సాహం, న్యాయమైన పంజాబీ భాషారాష్ట్ర వాంఛను నిరాకరించిన కాంగ్రెసు మొండితనం, జనసంఘ, అకాలీదళాల పెరుగుదలకు తోడ్పడ్డది

కాంగ్రెసు గుత్తాధికారానికి, మితవాద అభివృద్ధినిరోధకశక్తుల పెరుగుదలకూ - ఈ రెంటికీ వ్యతిరేకంగా ఖచ్చితమైన కార్యక్రమపునాదిపై ఎన్నికలలో పోరాడుతున్న పార్టీ కమ్యూనిస్టుపార్టీ

భారతప్రభుత్వ తటస్థ వైదేశిక నీతి స్థూలంగా సక్రమంగానే ఉన్నప్పటికీ, అటీవల పెక్కు సందర్భాలలో కాంగ్రెసు వైదేశిక నీతి మితవాదంవైపు మొగ్గు చూపుతున్నది అమెరికా పరిటనలో ప్రధాని నెహ్రూ అనవసరంగా తూర్పు యూరప్ ప్రజాస్వామ్యాలపై చేసిన నిందారోపణలేమి, అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాన్ని గుర్తించుటలో జాప్యం, గోవా విముక్తిని సాధించుటలో కాలయాపన మొదలైన అంశాలన్నీ ఈవిషయాన్నేరుజువు చేస్తున్నాయి అమెరికన్ బ్రిటిషు పెట్టుబడులకు ప్రభుత్వం కలిగిస్తూన్న ప్రత్యేక సౌకర్యాలు, మన ఆర్థిక వ్యవస్థ సర్వం సహాధికారానికి ప్రమాదం కలిగించే విధంగా తయారవుతున్నాయి

ప్రభుత్వరంగంలోని పరిశ్రమల నిర్వహణలో జరుగుతున్న లోపాలు, అవినీతి, ప్రభుత్వరంగాన్నే అపఖ్యాతిపాలు చేసేవిగా ఉన్నాయి కాంగ్రెసు మంత్రివర్గాలు వివిధ రాష్ట్రాలలో ప్రవేశపెట్టిన బూటకపు భూసంస్కరణల ఫలితంగా పేద ప్రజలకు ఒక్క ఎకరం భూమికూడా లభించలేదు కేరళ కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని కూలదోయటానికి కులమత శక్తులతో చేతులు కలిపేందుకు సైతం కాంగ్రెసు జంకలేదు అ చర్య దుష్పలితం మొత్తం దేశం అంతా నేడు అనుభవిస్తున్నది

దేశానికి అరిష్టదాయకమైన ఈ ప్రభుత్వ విధానాలను ఓడించి ప్రభుత్వ విధానాలలో అతివాదం వైపు మొగ్గు సాధించేందుకుగాను కాంగ్రెసు గుత్తాధికారాన్ని బలహీనపరచడం రానున్న ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ తన ప్రధాన లక్ష్యంగా చేపట్టింది

అధికారంలోకి వస్తే అమలు జరిపే వాగ్దానాల పట్టికమాత్రం కాదు కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళిక దేశం సరియైన మార్గంలో పురోగమించాలని కోరే అతివాదశక్తులందరినీ ఐక్యపరచి ప్రజల రాజకీయ చైతన్యాన్ని పెంచి, వారిని కార్యరంగంలోకిదించేందుకుపయోగపడే కార్యక్రమం అది

మితవాదంవైపు మళ్ళించే మార్గానికి, అతివాదంవైపుమళ్లించే మార్గానికి గల స్పష్టమైన తేడాను ప్రజలు గుర్తించడం అవసరం

గోధుమలపై కంట్రోళ్లు రద్దు

బియ్యంపైకూడా రద్దుచేస్తున్నట్లు లోక్‌సభలో మంత్రి పాటిల్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 4

గోధుమలపైన అన్ని కంట్రోళ్ళను ప్రభుత్వం ఎత్తివేసిందని, బియ్యంపైన కంట్రోళ్ళను ఎత్తివేయడం కొనసాగించుకున్నదని లోక్‌సభలో ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ నేడు తెలియజేశారు

బియ్యంపైన కంట్రోళ్ళను రద్దు చేసేముందు అందువల్ల ఎలాంటి ఇబ్బందులు కలగవని రూఢిగా తెలుసుకోవలసి ఉందని శ్రీ పాటిల్ అన్నారు

ఒక సభ్యుడడిగిన ప్రశ్నకు సమాధానంగా పైవిషయాలను శ్రీ పాటిల్ తెలియజేశారు

ఆహార ధాన్యాల నిల్వలపరిస్థితి అనుకూలంగానే ఉన్నది గనుక ఆహారానుండి ఆహార ధాన్యాల దిగుమతిని మానివేసే విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందా అని ఒక సభ్యుడు ప్రశ్నించారు

అందుకు పాటిల్ ఇలా అన్నారు "అమెరికాతో చేసుకొన్న పి ఎల్ 480 ఒప్పందాన్ని పూర్తిచేయడం పైనే ధాన్యం నిల్వల్లో మన అనుకూల పరిస్థితి ఆధారపడి వుంటుంది

భారత నిల్వల పరిస్థితి మెరుగుపరచడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది రబ్బీ తొమ్మిదినెలల్లో ఆహార ధాన్యాల నిల్వపై పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించుకున్నాము"

"జిన్నా కల లింకా ఫలవంతం కాలేదు"

జిన్నా సోదరి ఫతేమా ప్రసంగం

కరాచీ, డిసెంబరు 3

"పాకిస్తాన్ పితృ జిన్నా కన్న కలలు యింకా పండలేదు"ని జిన్నా సోదరి ఫతేమా జిన్నా నేడిక్కడ అన్నారు ఇస్లామిక్ సోషలిజం జిన్నా లక్ష్యమని ఆమె ఒక విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ చెప్పింది ఇస్లామిక్ సోషలిజం లక్ష్యం మానవుల మధ్య సమానత్వం సోదరత్వాలే నని చెప్పింది

పాకిస్తాన్ ఏర్పడిన 18 సంవత్సరాల తరువాతకూడా నేటికీ వేలాది ప్రజలు గుడిసెలలో నికృష్ట పరిస్థితులల్లో జీవిస్తూండడం భాగాలరమైన విషయమని ఆమె అన్నారు విద్యార్థులు తమ రాజకీయ దృక్పథాన్ని కొంత వైతాళికరణం చేసుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు "మీ హక్కుల్ని, ఉన్న అవకాశాల్ని ఎలా వినియోగించుకోవాలో మీకు తెలిసివ్వడం మీ భవిష్యత్తు మీదేకదా!" అని ఆమె అన్నారు

రక్షణ అకాడమీలో పత్రికల ప్రవేశం

ఎలాంటి నిషేధమూ లేదని రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 4

భారత దేశంలో వెలువడుతున్న ఏ వార, మాస పత్రికనైనా ఖడక్‌వాస్లా జాతీయ రక్షణ అకాడమీలోని సైనికులు తెప్పించుకో కూడదని నిషేధం ప్రభుత్వ విధించలేదని రాజ్యసభలో రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడుఖండితంగా చెప్పారు

ఫలానా పత్రికలు తెప్పించుకోవాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం చేయలేదని, ఏ పత్రికను తెప్పించాలన్న నిర్ణయాన్ని చేయవలసింది గ్రంథాలయ కమిటీయేనని కూడా శ్రీ రఘురామయ్య తెలియజేశారు

147 వార, మాసపత్రికలకు అకాడమీ డబ్బు చెల్లించిందని మరో ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు

బొంబాయి వారపత్రిక "కరంట్"ను తెప్పించుకోవడంపై గ్రంథాలయం నిషేధం విధించిందని, అంతేగాక ఉచితంగా పంపుతా మన్నప్పటికీ గ్రంథాలయ కమిటీ నిరాకరించిందని శ్రీ ఏ డి మణి ఆరోపించారు

ఏ పత్రికపై నైనా నిషేధం ఉన్నదనడం నిజంకాదని శ్రీ రఘురామయ్య చెప్పారు అయితే ఈ పత్రిక విషయంలో సమాధానంచెప్పడానికి కొంత కాలవ్యవధి తనకు కావాలని మంత్రి చెప్పారు

"సభ్యుడు ఉచితంగా ఆ పత్రికను స్వీకరిస్తానన్నారు అలాంటి ప్రశ్న సభ్యుడు కోరడం సరికాదు," అని మంత్రి అన్నారు

గ్రంథాలయం తెప్పించుకుంటున్న పత్రికల్లో బొంబాయినుండి వెలువడే మరో పత్రిక "బిల్ట్జ్"గాని, కమ్యూనిస్టు వార పత్రిక "న్యూఏజ్"గాని లేవని మంత్రి చెప్పారు ఢిల్లీనుండి వెలువడే "బ్లిట్జ్" పత్రికను కమిటీ తెప్పించుకున్నదని ఆయన చెప్పారు

గ్రామాలలో మూడవ వంతు లంకభూములఅమ్మకంసమస్య

విరమించే విషయం ఆలోచనలో ఉన్నట్లు శాసనసభలో మంత్రి వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 3

గ్రామాలలోని మూడవవంతు లంక భూములను వేలం వేయడానికి కేటాయించాలని ఇంతకుముందు నిర్ణయించారనీ, ఈ కేటాయింపును ఇప్పుడు విరమించే విషయం పరిశీలనలో ఉందనీ డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి నిన్న శాసనసభలో శ్రీ స్వర్ణ వేమయ్య ప్రశ్నకు సమాధానం ఇచ్చారు

భీమునిపట్నం తాలూకా

డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ కె వి రంగారెడ్డి శ్రీ సూర్యనారాయణ అడిగినప్రశ్నకు సమాధానం యిస్తూ 1960 లో విశాఖజిల్లా భీమునిపట్నం తాలూకాలో పంటలు దెబ్బతిన్నాయని తెలియజేశారు 98 గ్రామాలలో పల్లపుప్రదేశాలు 16,981 ఎకరాలకరకుదెబ్బతిన్నాయనీ, రు 61,752 రెమిషన్ యివ్వడమైందనీ తెలియజేశారు

మూలవాగు ప్రాజెక్టు

కరీంనగర్ జిల్లాలోని మూలవాగు ప్రాజెక్టు సర్వే పని పూర్తి అయినట్లు శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం యిచ్చారు ఈ ప్రాజెక్టు పూర్తియగు ప్రణాళికలో చేర్చబడిందనీ, అయితే ఎస్టిమేట్లు ఇంకా తయారు కాలేదనీ అన్నారు ఎస్టిమేట్లు తయారైన తరువాత పని ప్రారంభిస్తారని అన్నారు

ధర్మవరం చెరువు

కిరిసిల్లతాలూకా అడవిపాకులగ్రామంలోనిధర్మవరంచెరువు అంచనాలు ఇంకా పరకకు మంజూరు కాలేదనీ, ఇందుకు రు 8 లక్షల 86 వేలు అవుతుందని అంచనా వేశారనీ ఒక ప్రశ్నకు మంత్రి జవాబు యిచ్చారు ఈ ప్రాజెక్టును పూర్తిచేసే ప్రణాళికలో చేర్చినట్లు, ఈ పథకం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు మంత్రి తెలియజేశారు

సైన్సు విద్యార్థులకు ఉచిత వేతనాలు

బి ఎస్‌సి చదివిన సైన్సు టీచర్లు కొరతగా ఉన్నచోట పి యు సి, హైస్కూల్ ఎస్ సి లలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైనవారికి ఉచిత వేతనాలు యివ్వడంద్వారా సైన్సు గ్రాడ్యుయేట్లను తయారుచేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నట్లు విద్యామంత్రి శ్రీ ఎస్ బి పట్టాభిరామారావు, శ్రీ రాజగోపాలన్ అడిగిన ప్రశ్నకు సమాధానం యిచ్చారు 1961-62లో ఇటువంటి చోట్ల 500 మంది విద్యార్థులకు ఉచిత వేతనాలు యిస్తారనీ, ఇందులో కొంతభాగం కేంద్రం భరించే విషయం ఆలోచించబడుతుందనీ మంత్రి తెలిపారు

సాయం కళాశాలల్లో చదివే ఎన్. జి. ఓ లు

హైదరాబాద్‌లోని సాయంకళాశాలలో చదివే ఎన్ జి ఓ లకు సౌకర్యాలు కల్గించే సమస్యలేదనీ, తల్లిదండ్రులమీద ఆధారపడి వున్నవారికి తప్పితే ఆర్జించుకుంటున్నవారికి ఇటువంటి సౌకర్యాలు కల్గించడం ప్రభుత్వ సంప్రదాయంకాదనీ మంత్రి మరో ప్రశ్నకు సమాధానం యిచ్చారు

భూమిసాగు సొసైటీలు

రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలలో ఉన్న లాండ్ కాలనైజేషన్ సొసైటీలలో మాజీ సైనికులు 1179 మంది పరకకు ఉన్నారని సహకారశాఖా మంత్రి శ్రీ చంద్రమౌళి ఒక ప్రశ్నకు సమాధానం యిచ్చారు ఇటువంటి కాలనీలక్రింద 18,158 ఎకరాలున్నదని తెలిపారు "వీరికిచ్చిన అప్పులు రు 5,46,428 పరకకు ఉన్నాయి గ్రాంట్లు రు 10,59,682 పరకకు ఉన్నాయి. వీరికి భూమి ఉచితంగానే యివ్వబడింది అయితే సంవత్సరాలతరబడి పన్నులు మినహాయించారు. నీటి పన్నులు రెండు సంవత్సరాల పరకకు మినహాయించారు అయితే ప్రతి సంవత్సరం మొత్తంభూమిలో 1/5 వంతు భూమిని సాగులోకి తీసుకురావాలి" అని మంత్రి తెలిపారు

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలనుండి కార్మికసంఘాలను రిజిస్టరు చేసుకోవలసిందిగా కోరుతూ వచ్చిన 55 దరఖాస్తులింకా విచారణలో వున్నాయని కార్మికమంత్రి రామచంద్రారెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

సంఘాల దరఖాస్తుఫారాలు నింపడంలో లోపాలు చేయడంవల్ల, ఆ లోపాలను సరిచేయవలసిందిగా ఆ సంఘాలకు దరఖాస్తులు తిరిగి పంపవలసివచ్చినందువలన ఈఆలస్యం జరుగుతున్నదని రామచంద్రారెడ్డి అన్నారు

మరికొన్ని ప్రశ్నలకు సమాధానంగా మంత్రిరామచంద్రారెడ్డి ఇలా అన్నారు

తెలంగాణాలో 75 సారాయిదుకాణాలున్నాయి అందులో 19 మండలకేంద్రాలలో వున్నవి ఆంధ్రప్రదేశ్ ఏర్పడటానికిపూర్వం మండలకేంద్రాలలో 80 విదేశీసారాయిదుకాణాలుండేవి అన్నారు

ఒక ప్రశ్నకు ఆరోగ్యశాఖా మంత్రి పి వి జి రాజు సమాధానమిస్తూ రాష్ట్రంలో 1960-61 లో 182 మంది తాటిచెట్టు పైనుండి పడి మరణించినట్లు తెలియజేశారు

ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడైన ఇతర వివరాలు

శ్రీకాకుళం జిల్లాలోని తాపర అగ్రహారాన్ని ప్రభుత్వం 1961 జూలై 10న స్వాధీనపరచుకుంది రాయదుర్గం బళ్ళారిరోడ్డు మరమ్మతు పనులను హైవేస్ శాఖ చేపట్టింది

మహబూబ్‌నగర్ జిల్లా పెన్నుచర్ల పంచాయతీ అధ్యక్షుడు డబ్బు దుర్వినియోగం చేశాడన్న విషయాన్ని ప్రభుత్వం విచారించగా నిజమే అని తేలింది కాని అవకతవకలు జరిగాయి

రాజకీయ పార్టీలు ప్రజలకు కాంగ్రెసు కమిటీ కార్యదర్శి పార్టీ టికెట్టు పొందితేనేగాని గుర్తించబడు

షార్క్ లివర్ ఆయిల్

హైదరాబాద్, డిసెంబరు 4

కాకినాడలో 1961 - 62 సంవత్సరంలో 75 వేల వ్యయంతో షార్క్ లివర్ నూనె ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ప్రయత్నం జరుగుతుందని అటవీ, మత్స్య పరిశ్రమలశాఖా మంత్రి శ్రీ మందుముల నరసింగరావు శ్రీ రాజగోపాల నాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానం యిస్తూ తెలియజేశారు

తెలంగాణాలో మద్య విక్రయశాలు

తెలంగాణాలో ప్రస్తుతం 75 మద్య విక్రయశాలు అన్నాయనీ, ఇందులో ఒక్కొక్కచోట 19వ్వన హైదరాబాద్ సికింద్రాబాద్‌నగరాలలో ఉన్నాయనీ ఉపముఖ్యమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ ఏర్పడకముందు హైదరాబాద్‌లో 17, సికింద్రాబాద్‌లో 18 విదేశీమద్య విక్రయశాలలు ఉన్నవనీ, ఈ విదేశీ మద్యవిక్రయశాలల సాంవత్సరిక ఆదాయం రు 8 లక్షల 40 వేలనీ మంత్రి తెలియజేశారు

తెలంగాణాలో మద్యనిషేధం

ప్రవేశపెట్టే సమస్యపై మంత్రి వివరణ

హైదరాబాద్, డిసెంబరు 4

నిరాహారదీక్ష ద్వారాగాని, ప్రజాస్వామిక విరుద్ధమైన మరే పద్ధతి ద్వారాగాని తెలంగాణాలో మద్యనిషేధం ప్రవేశపెట్టటం ప్రభుత్వాన్ని బలవంతం చేయలేదని ఎక్సైజుశాఖా మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడు శాసనసభలో స్పష్టం చేశారు సర్వోదయ నాయకుడు శ్రీ పాధుకుబ్రహ్మణ్యం నిరాహారదీక్ష విషయాన్ని ప్రభుత్వప్పట్టికి తెచ్చే ప్రతిపాదనపై మంత్రి ఈ ప్రకటన చేశారు.

జుమ్మా మసీదువద్ద ప్రేలుడు

లోక్‌సభలో హాయిదా తీర్మానం త్రోసివేత

న్యూఢిల్లీ, డిసెంబరు 4

ఢిల్లీలోని జుమ్మా మసీదుప్రాంతంలో నిన్న జరిగిన ప్రేలుడు ఘటనలో మత ప్రసక్తిలేదని అటూనే ఏవిషయం కూడ ఖచ్చితంగా చెప్పలేదని కేంద్ర హోంశాఖామంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో చెప్పారు

(నిన్నటి ప్రేలుడువల్ల ఒకరు మరణించారు మరో ముగ్గురు గాయపడ్డారు.)

ఈ ఘటనపై సీబీ దర్యాప్తుచేయాలని శ్రీ మోహన్‌స్వరూప్, మరికొందరు హాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు ఆ ఘటనకు గల కారణాలేమిటో సరిగ్గా నడంలో పోలీసులు విఫలమైన పరిస్థితిని గురించి చర్చించాలని హాయిదా తీర్మానం కోరింది

తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇంకా ఇలా అన్నారు

"గత రెండు సంవత్సరాలుగా పోలీసు ఉపరాష్ట్రపతి లో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు 1959 జనవరినెలనుండి అలాంటి ఘటనలు రాజధానిలో జరగడంలేదు అంతకు ముందు ఇలాంటివి నేరం జరుగుతుండేవి

నిన్నటి ఘటనగురించి నేనెక్కువ చెప్పలేను దాని పైదర్యాప్తు జరుగుతున్నది ప్రాథమిక పరిశీలన పూర్తయ్యేంతవరకూ దానిపైఎలాంటి ప్రకటనలు ముందుగానే చేయడం మంచిదికాదు"

తీర్మానాన్ని స్పీకరు అనంతశయనం అయ్యంగార్ నిరాకరించారు.

ఈ ప్రేలుడులో విదేశస్థుల కోట్ల ఏమైనా ఉన్నదా అని ప్రజరాజ సింగ్ అడిగారు

"అన్నిలా భావించడంలేదని మంత్రి జవాబిచ్చారు

పాక్ - ఆక్రమిత కాశ్మీర్మ నాయకుని ప్రగల్భాలు

కరాచీ, డిసెంబరు 3

పాక్ ఆక్రమిత కాశ్మీర్ అధ్యక్షుడు కర్షిద్, కాశ్మీర్ సమస్యను బిరాపక తీసుకువెళ్ళాలన్న పాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ, ఇందువల్ల ఏదో పూడిపడుతుందని తమ ప్రజలు పెద్దగా ఆశించడం తప్పనీ చెప్పారు భద్రతా సంస్థలో ఈ సమస్యచర్చకు రావడంద్వారా కనీసం దానిపై ప్రజలదృష్టి దక్కేసారైనా పడుతుందా అని ఆయన అన్నారు కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరుగుతుని భద్రతా సంస్థం తీర్మానించిన యుద్ధాన్ని నెరవేర్చలేక పోయిందని, ఇందుకు నిరంతరం దౌత్యమార్గాల ద్వారా ఒత్తిడి, ప్రజాభిప్రాయాన్ని చైతన్యవంతం చేయడం అవసరమని ఆయన అన్నారు కాశ్మీర్‌ను సంపూర్ణంగా 'విముక్తి' కలిగించుటకు సిద్ధం కావాలని అన్నారు

డిసెంబరు 9 న ఆసియాఆఫ్రికా చారిత్రక మహాసభకు ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు.

కలవారికిభోజ్యం కష్టజీవులకుపూజ్యం

"పన్నులు విధించకపోతే ప్రభుత్వ మెలాగడుతుంది? ప్రజాధనం విషయంతంగా కావాలంటే ప్రజలు అదనపు త్యాగాలు చేయవలసిందే"నంటూ వాదించుకుంటూంటారు కాంగ్రెసు నాయకులు ఒక విధంగా చూస్తే అదినిజమే పన్నులేకుండా ప్రస్తుతపథకాలతో ప్రభుత్వం నడవడం అసంభవమే కాని మరప్రభుత్వం చేస్తున్న దేమిటంటే పేదప్రజలపై పన్నుల పరోక్షపుపన్నులు పెంచడం, ధనికులపై పన్నులను తగ్గించడం, మరికొన్ని సందర్భాల్లో పూర్తిగా రద్దుచేయడం.

ధనికులపై పన్నులను ఏయేటికాయేడు భారతప్రభుత్వం ఎలా తగ్గించుకొంటూ వచ్చిందో ప్రస్తుతానికి పరిశీలిద్దాం

1950-51 లో

చేసిన తగ్గింపులు, ఇచ్చిన మినహాయింపులు

1 వ్యాపార లాభాలపై పన్ను రద్దు,

2 కంపెనీల ఆదాయంపై విధించే పన్ను రేటు తగ్గింపు

3 10 శాతం, అంతకుపైబడి ఆదాయంవచ్చే వ్యక్తులపైన విధించే ఆదాయం పన్ను రేటు తగ్గింపు,

(4) పన్నులు విధించకుండా మినహాయించే అవిభక్త హిందూకుటుంబాల ఆదాయం పరిమితి హెచ్చింపు,

1953 - 54 లో

చేసిన తగ్గింపులు, ఇచ్చిన మినహాయింపులు

(1) వ్యక్తిగత ఆదాయం పన్ను విధించకుండా మినహాయించే ఆదాయం పరిమితి హెచ్చింపు,

1957 - 58 లో

(1) మొత్తం పెట్టుబడిలో రు నుండి 10 శాతం వరకు లాభాలను కంపెనీ వాటాదారులు పంచుకుంటే దానికి 12½ శాతం డివిడెండ్స్ పన్ను విధించబడుతుండేది దాన్ని 12½ నుండి 10 శాతానికి ప్రభుత్వం తగ్గించింది, పెట్టుబడిలో 10 నుండి 15 శాతం వరకు లాభాలు పంచుకొంటే దాని మీద విధించే 25 శాతం పన్ను 20 శాతానికి తగ్గించింది, పెట్టుబడిలో 15 శాతానికి పైగా లాభాలు పంచుకొంటే దానికి 37½ నుండి 30 శాతానికి డివిడెండ్స్ పన్ను తగ్గించింది

2 ఒక శాస్త్రోపరేషన్ నుండి మరో శాస్త్రోపరేషన్‌కు లాభాలను తరలించి పెట్టుబడిగా వినియోగించుకొంటే ఇలాంటి డివిడెండ్లమీద సూపర్ టాక్సు (పన్ను) విధించబడుతున్నది భారతీయ కంపెనీలపైన అలాంటి డివిడెండ్లమీద విధించే సూపర్ టాక్సును 17 నుండి 10 శాతానికి ప్రభుత్వం తగ్గించింది అలాగే విదేశీ కంపెనీలపైన విధించే 20 శాతం సూపర్ టాక్సును 10 శాతానికి తగ్గించింది.

3 తమ శాఖల ద్వారా భారతదేశంలో పెట్టుబడి పెట్టి లాభాలను తరలించుకొనియే విదేశీ కంపెనీలపైన విధించే శాస్త్రోపరేషన్ టాక్సును 36 శాతంనుండి 30 శాతానికి తగ్గించింది

1958 - 59 లో

1 వ్యాపారం, వృత్తి చేసుకొంటూ సాటుపై ఇచ్చిన దానధర్మాలపై పన్ను ప్రభుత్వం మినహాయించింది అలాగే మాజీ సంస్థానాధీశ్వరులు తమ భరణం నుండి ఇచ్చే దానంపై కూడ పన్ను మినహాయించింది

1960-61 లో

1 కంపెనీలపైన విధించే సంపద పన్ను రద్దు,

2 నిర్ణీతమైన లాభాలను మించి వాటాదారులు అధిక లాభాలు పంచుకుంటే విధించేపన్ను రద్దు

1961-62 లో

1 కంపెనీల వాటాదారుల కొత్త బోనసులపై విధించే పన్ను 80 శాతం నుండి 12½ శాతానికి తగ్గింపు

2 తమ దేశంలోని తమ కంపెనీశాఖ కాని, మరో భారతదేశ కంపెనీలనుండి విదేశీకంపెనీలు పొందే లాభాలపై విధించే పన్ను 68 శాతంనుండి 40 శాతానికి తగ్గింపు

3 భారత సంస్థలనుండి తమ సర్వీసులకుగాను లభించిన విదేశ కంపెనీలకు జీతాల రూపంలో లభించే ఆదాయంపైన విధించే పన్ను 68 శాతం నుండి 50 శాతానికి తగ్గింపు

4 విదేశ సాంకేతిక నిపుణుల ఆదాయంపై పన్ను విధించకుండాఉండే శాతం గడువు పొడిగింపు

5 కొత్తగా స్థాపించే హోటళ్ళకు 5 సంవత్సరాలపాటు పన్ను విధించనని ప్రభుత్వం హామీయిచ్చింది

పెట్టుబడిదారులపైన మమత, పెట్టుబడిదారీవిధానంపైన మోజు కాంగ్రెసు ప్రభుత్వానికున్న దనడానికి ఇంతకంటె తార్కాణా లేమి కావాలి?

వోట్లకూ, సీట్లకూ పొత్తు పూజ్యం

1957 సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో వివిధ రాష్ట్రశాసనసభలకు సంబంధించి మొత్తం పోలైన వోట్లలో కాంగ్రెసుకు వచ్చిన వోట్లు 45 49 శాతం మాత్రమే పార్లమెంటుకు సంబంధించి కాంగ్రెసుకు వచ్చిన వోట్లు 47 78 శాతం మాత్రమే!

అయితేనేం? మొత్తం శాసనసభ స్థానాల్లో 65 1 శాతాన్ని, లోక్‌సభస్థానాల్లో 75 శాతాన్ని కాంగ్రెసు చేజిక్కించుకొన్నది

అంతేకాదు, లోక్‌సభలో పోటీచేసిన 482 స్థానాల్లో 100 కి 50 మించి కాంగ్రెసుకు వోట్లు వచ్చిన నియోజకవర్గాలు 140 మాత్రమే అలాగే పోటీచేసిన 2 858 శాసనసభా స్థానాల్లో కాంగ్రెసుకు 100 కి 50 కి మించి వోట్లు వచ్చిన నియోజకవర్గాలు

గగారిన్‌కు 5 లక్షల ప్రజల స్వాగతం

బొంబాయిలో అపూర్వ పౌరసన్మానం

బొంబాయి, డిసెంబరు 8 కార్యక్రమాలు మండలంలో వివిధ రక్షిత నౌకలు పయనించిన మార్గా చూపే ఒక పెద్ద పటంక్రింద నిల ప్రధాన రోదసీ యాత్రీకుడు మేజర్ గగారిన్, ఇక్కడ అయిదు లక్షలమంది పౌరులయిన సభలో ఇలా న్నారు

"అందరూ కలసి జీవించడానికి భూమిపైన ఎలా తగినంత స్థలం దో అలాగే, రోదసీయానం చేయా కొన్న వారందరికీ అంతరిక్షంలోతగిన స్థలం వుంది

నేడిక్కడ మేజర్ గగారిన్‌నుసన్మా నించడానికై ఆశగిన బహిరంగసభ, ఇక్కడ గతంలో జరిగిన సభలన్నిటి కన్నా పెద్దది

"విశ్వం శాశ్వతమయినది అనంత మయినది ఇది శాంతియుత సహజీవ నికి అద్భుతమైన రంగస్థలం" అని మేజర్ గగారిన్ అన్నప్పుడు రెండు లక్షల మంది శ్రోతలు ఒక్కసారిగా హర్ష ధ్వానాలు చేశారు

సన్మానసభను శివాజీ పార్కులో ఏర్పాటు చేశారు

సోవియట్ రోదసీయాత్రికునికి స్వాగతమివ్వడానికై ఇక్కడికి వచ్చిన కృష్ణమీనన్ "ఇది బ్రహ్మాండమైన సన్మానం" అని వర్ణించారు

రాజకీయ, సాంస్కృతిక, కార్మిక సంఘాలు సందర్భపైగా సన్మానసభను ఏర్పాటుచేశాయి

సమీపంలో 25 సంస్థలుమాత్రమే గగారిన్, ఆయన సతికి పూలమాలలు వేసి స్వాగతమిచ్చారు

మరో డజను సంఘాలు వారికి బెండు పెట్టలు మొదలగు బహుమతులు ఇచ్చాయి

గత ఏప్రిల్‌లో రోదసీయాత్రచేసిన తరువాత గగారిన్ మాస్కో ఎర్రచౌక్‌లో నిలబడి సైనిక వందనం అందుకొన్న సభలోపలికి ఇక్కడ పెద్ద వేదికను నిర్మించి దానిని పూలదండలతో అలంకరించారు. మహారాష్ట్ర జాతీయ సంప్రదాయానుసారంగా ముస్తాబయిన మహారాష్ట్ర బాలికలు హారతి పళ్ళెంతో గగారిన్‌కు స్వాగతమివ్వగా సతికి తిలకం పెట్టారు చుట్టూ చిన్న పేలాది బాలబాలికలు గగారిన్ చిత్రపటాలను చేబూని "గగారిన్ జిందాబాద్" అని నినాదాలు చేశారు

గగారిన్ సతి భారతీయ శ్రీ తలపై మల్లెపూల దండను కొప్పులో తురుముకొన్నది

మహారాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ వసంతరావ్ నాయక్ ప్రసంగిస్తూ గగారిన్ "సోవియట్ సాంకేతికశాస్త్రం ఈ నాడు ప్రపంచమంతా మహాద్భుతాలకు కూడా ప్రతి" అని అన్నారు.

శ్రీ కృష్ణమీనన్ ఇలా అన్నారు: "గగారిన్ ఈ నాటి మానవ శ్రేష్ఠులలో ఒకరు ఇక్కడ సుమిహాడిన ఈ లక్షలాది ప్రజానీకం కేవలం ఏదో వింత, వినోదంకోసం వచ్చినవారుకారు గగారిన్ విజయం మానవ విజయమని అభిప్రాయంతో ఆయనకు నీరాజనాలర్పించేందుకు వచ్చిన పౌరులు మేజర్ గగారిన్ భారతదేశానికి రావటంవల్ల, ఆసియా యూరపు ఖండాలకుచెందిన రెండుదేశాల మధ్య మైత్రి మాతమానురాగబంధం పెరుగుతుంది

విమాన పరిశ్రమను పటిష్ఠపరచడంలో శ్రీ మీనన్ చేస్తున్న కృషి గగారిన్ తన అనందాన్ని వ్యక్తపరచారు మానవులంతా సన్నిహిత సౌభ్రాతృత్వంతో మెలగేశుభదినం కావాలనీ, యుద్ధ విమానాలు, రక్షణ యంత్రాలు అవసరంలేకుండా భయం లేకుండా జీవించగలిగే రోజొకటి వస్తుందనీ నేను యెదురు చూస్తున్నా"నని గగారిన్ అనగానే ప్రజలు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

అంతరిక్ష యానం సాధ్యపడడానికి కృషిచేసిన వారందరికీ ప్రత్యేకంగా నివాళులర్పిస్తూ గగారిన్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు ప్రపంచంలో నిశాస్త్రవేత్తలందరికీ ఫలితమే తన అంతరిక్షయాన విజయమన్నారు

గగారిన్ రష్యన్ భాషలో మాట్లాడగా ఇంగ్లీషు, మరాఠీ భాషల్లో ఆయన ప్రసంగాన్ని తర్జుమా చేశారు

రోదసీ శాస్త్రానికి సంబంధించి గగారిన్ ప్రసంగం ఒక ఖనిజపూరితమైన పోజరైన ప్రజలకు ఆయన ప్రసంగం ఎన్నో కొత్త తత్వవిషయాలను తెలియజేస్తుంది సామాన్య ప్రజలకై అర్థంచేసుకొనే పద్ధతిలో అంతరిక్షయానానికి చెందిన అనేక సమస్యలను గగారిన్ విడమర్చి చెప్పి సభికులను ముగ్ధులను గావించారు అంతరిక్ష శాస్త్రానికి సంబంధించిన, యానానికి సంబంధించి, అందులకై చేసుకొన్న ఏర్పాట్లు, ప్రస్తుతంలో అంతరిక్షయానం చేయడంలోగల సమస్యలను గగారిన్ అతి నైపుణ్యంగా చిన్న చిన్న సదాల్లో వర్ణించి సభవెచ్చిపట్లు చెప్పారు

గంటసేపు ప్రసంగించిన తర్వాత వేదికకు మూడువైపుల ఉన్నటువంటి ప్రజలకు స్పష్టంగా కనుపించేందుకై వేదికమీద ఒకవైపునుండి మరోవైపుకు వచ్చారు అతిశక్తివంతమైన విద్యుత్ శాంతిని ఆయనపైన ప్రసరింపజేశారు వేదికలో భారతజాతిపిత గాంధీజీ, సోవియట్ విప్లవ మహానాయకుడు లెనిన్‌ల చిత్రపటాలను అలంకరించారు భారత, సోవియట్ జాతీయపతాకాలు వేదికపైన ఇరువైపుల ఎగరేశారు

అక్కడినుండి గగారిన్ మరో కార్యక్రమానికి వెళ్ళిపోతుండగా జాతీయ గీతాలు కవులబడ్డాయి

"నక్షత్రాలకు బాట" అనే తన జీవిత చరిత్ర గ్రంథాన్ని గగారిన్ శివాజీపార్కులో తనకు పౌరులిచ్చిన సన్మానసభలో ఆవిష్కరించారు అది భారతదేశంలో ముద్రితమైన గ్రంథం

గగారిన్ సంతకంచేసిన పుస్తక ప్రతులను శ్రీ కృష్ణమీనన్‌కు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై బి. చౌహాన్, భారత-సోవియట్ సాంస్కృతిక మండలి అధ్యక్షుడు డాక్టర్ ఏ వి బాలిగాలకు బహూకరించారు

భారతవైమానికునికి రోదసీయాన శిక్షణ

సోవియట్ ఇంజినీర్ ఆహ్వానం

బొంబాయి, డిసెంబరు 8

రోదసీ యాత్రకు సంబంధించిన సోవియట్ ఇంజినీరింగ్ నిపుణుడు లెఫ్టెనెంటు జనరల్ యస్ పి కొరొలెవ్ ఈ డిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అంతరిక్ష యాత్రకు ఒక భారతీయుడు వైమానికుని శిక్షణను యివ్వడానికి సంతోషపడతామని తెలియజేశారు

అంతేకాక ఈ విషయమై భారత-సోవియట్ ప్రభుత్వాలమధ్య ఒప్పందం జరిగే అవకాశాలున్నవి పున్నదన్నారు

జనరల్ కొరొలెవ్ ప్రస్తుతం మేజర్ యూరీ గగారిన్‌తో పాటు బొంబాయిలో వున్నారు ఆయనతో ఇండియాలో పర్యటించుతున్నారు

జనరల్ కొరొలెవ్ పత్రికల వారితో మాట్లాడుతూ అంతరిక్ష యాత్రకు ఎంత ఖర్చు అవుతుందో, శిక్షణకు ఎంత మంది శాస్త్రజ్ఞులు అయితే అంతరిక్ష నౌకకు చాలాఖర్చు అవుతుందనీ, అంతరిక్ష యాత్రకు వెళ్ళడానికి సోవియట్ యూనియన్‌లో చాలా మంది సంసిద్ధంగా వున్నారనీ ఆయన చెప్పారు

కెటో విమాన రోదసులలో సోవియట్‌లో అంతరిక్ష యానంలో శిక్షణ యిస్తున్నారనీ ఆయన చెప్పారు

చైనా దేశస్థులు

భారత ప్రభుత్వం విచక్షణ చూపుతున్నదని చైనా ఆరోపణ

హాంకాంగ్, డిసెంబరు 8

భారత దేశంలోని చైనా దేశస్థుల పట్ల భారత ప్రభుత్వం విచక్షణ చూపుతున్నదనీ, వారిని నిర్దయారాయంగా వేధిస్తూ పోలీసు బందోబస్తుతోదేశం నుండి వెళ్ళిపోవడం పంపించి వేస్తున్నదనీ సదరు చైనా వార్తాసంస్థ ఆరోపించింది

భారత ప్రభుత్వ చర్యలమూలంగా చైనా ప్రజలలో తీవ్ర ఆందోళన రేకెత్తిందని ఈ వార్తా సంస్థ వ్యాఖ్యానించింది

సదరు చైనా వార్తా సంస్థ ప్రకటనలో ఇంకా ఇలా ఉంది

"భారత దేశంలోని చైనా దేశస్థులు పాలుపరుచుండటానికి వీలు లేకుండా చేసింది వాహనక వృత్తులు కోల్పోయేలాగాచేసింది కుటుంబాలనుండి వారిని ఎడబాపింది భారత వ్యతిరేక చర్యలతో పొల్గొంటున్నట్లు నిశ్చేతుకమైన ఆరోపణలుచేసింది"

అలా భారత ప్రభుత్వం నవంబరు 21న చైనాదేశస్థులను కొందరిని టిబెట్టు సరిహద్దులకద్దకు తీసుకొని వెళ్ళి అక్కడినుండి దేశం వెలుపలికి పంపించివేసింది అని ఈ వార్తా సంస్థ తెలియచేసింది నుండి పంపించివేయబడ్డ చైనా దేశస్థుల పట్టుల్లో ఇది పాల్గొనదట

భారత వైమానికునికి రోదసీయాన శిక్షణ

సోవియట్ ఇంజినీర్ ఆహ్వానం

బొంబాయి, డిసెంబరు 8

రోదసీ యాత్రకు సంబంధించిన సోవియట్ ఇంజినీరింగ్ నిపుణుడు లెఫ్టెనెంటు జనరల్ యస్ పి కొరొలెవ్ ఈ డిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అంతరిక్ష యాత్రకు ఒక భారతీయుడు వైమానికునికి శిక్షణను యివ్వడానికి సంతోషం పడతామని తెలియజేశారు

అంతేకాక ఈ విషయమై భారత-సోవియట్ ప్రభుత్వాలమధ్య ఒప్పందం జరిగే అవకాశాలున్నవి పున్నదన్నారు

జనరల్ కొరొలెవ్ ప్రస్తుతం మేజర్ యూరీ గగారిన్‌తో పాటు బొంబాయిలో వున్నారు ఆయనతో ఇండియాలో పర్యటించుతున్నారు

జనరల్ కొరొలెవ్ పత్రికల వారితో మాట్లాడుతూ అంతరిక్ష యాత్రకు ఎంత ఖర్చు అవుతుందో, శిక్షణకు ఎంత మంది శాస్త్రజ్ఞులు అయితే అంతరిక్ష నౌకకు చాలాఖర్చు అవుతుందనీ, అంతరిక్ష యాత్రకు వెళ్ళడానికి సోవియట్ యూనియన్‌లో చాలా మంది సంసిద్ధంగా వున్నారనీ ఆయన చెప్పారు

కెటో విమాన రోదసులలో సోవియట్‌లో అంతరిక్ష యానంలో శిక్షణ యిస్తున్నారనీ ఆయన చెప్పారు

చైనా దేశస్థులు

భారత ప్రభుత్వం విచక్షణ చూపుతున్నదని చైనా ఆరోపణ

హాంకాంగ్, డిసెంబరు 8

భారత దేశంలోని చైనా దేశస్థుల పట్ల భారత ప్రభుత్వం విచక్షణ చూపుతున్నదనీ, వారిని నిర్దయారాయంగా వేధిస్తూ పోలీసు బందోబస్తుతోదేశం నుండి వెళ్ళిపోవడం పంపించి వేస్తున్నదనీ సదరు చైనా వార్తాసంస్థ ఆరోపించింది

భారత ప్రభుత్వ చర్యలమూలంగా చైనా ప్రజలలో తీవ్ర ఆందోళన రేకెత్తిందని ఈ వార్తా సంస్థ వ్యాఖ్యానించింది

సదరు చైనా వార్తా సంస్థ ప్రకటనలో ఇంకా ఇలా ఉంది

"భారత దేశంలోని చైనా దేశస్థులు పాలుపరుచుండటానికి వీలు లేకుండా చేసింది వాహనక వృత్తులు కోల్పోయేలాగాచేసింది కుటుంబాలనుండి వారిని ఎడబాపింది భారత వ్యతిరేక చర్యలతో పొల్గొంటున్నట్లు నిశ్చేతుకమైన ఆరోపణలుచేసింది"

అలా భారత ప్రభుత్వం నవంబరు 21న చైనాదేశస్థులను కొందరిని టిబెట్టు సరిహద్దులకద్దకు తీసుకొని వెళ్ళి అక్కడినుండి దేశం వెలుపలికి పంపించివేసింది అని ఈ వార్తా సంస్థ తెలియచేసింది నుండి పంపించివేయబడ్డ చైనా దేశస్థుల పట్టుల్లో ఇది పాల్గొనదట

దేశక తృతీయ ప్రణాళికలో చేర్చిన పథకాలతోడు, నిరుద్యోగులకు ఉద్యోగంచూపించే కేంద్ర పథకాలను కొన్నింటిని కేరళలో అమలుజరిపే విషయం కేంద్రం ఆలోచిస్తున్నది

ఆంధ్రలో శాసనసభకు మరికొందరు కాంగ్రెసు అభ్యర్థులు

హైద్రాబాద్, డిసెంబరు 8

హైద్రాబాద్‌జిల్లా టి అంజయ్య (ముషీరాబాద్), బి కె నాయక్ (సుల్తాన్‌బజార్), కె సీతయ్యగుప్త, రాజుదేవ్ (చేరం బజార్ మరియు హైదరాబాద్), ఎం ఎం అహిం (అసిఫ్ నగర్), మీర్ అహమ్మద్ అలీఖాన్ (మలక్‌పేట), పాబుద్దీన్ అహమ్మద్ ఖాన్ (యాకుత్‌పురా), కె ఎస్ నారాయణ (సికింద్రాబాద్), శ్రీమతి సుమిత్రాదేవి (హైద్రాబాద్ తూర్పు), శ్రీమతి రోజామిస్త్రి (జాబిలీహిల్స్), డాక్టర్ ఎం ఎస్ లక్ష్మీనరసయ్య (ఇబ్రహీంపట్నం), కె వి రంగారెడ్డి (మేడిచల్), వి రామారావు (చాదర్ఘాట్) డాక్టర్ ఎం కెన్నారెడ్డి (తాండూరు), అరిగె రామస్వామి (నిజామాబాద్)

నిజామాబాద్ జిల్లా: శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి (ఎల్లారెడ్డి), వి రంగారెడ్డి (కామారెడ్డి)

అదిలాబాద్ జిల్లా: శ్రీ గోపిడి నరసారెడ్డి (సిర్పూర్), పి నర్సారెడ్డి (నిర్మల్), కె ఆశన్న (అదిలాబాద్), పి జాదవరెడ్డి (బోధ్), కె భీమారావు (ఆసిఫాబాద్), జి వి నరసింగరావు (ఆర్మూర్‌పెట్టేపేట), కె రాజమల్లు (బెజ్జూరు)

కరీంనగర్ జిల్లా: శ్రీ ఎం నరసింహారావు (మంథెని), బుట్టి రాజారాం (పెద్దపల్లి), పి రామచంద్రరావు (సుల్తాన్‌బాద్), వి రామలింగం (చొప్పదండి), కె చొక్కారావు (కరీంనగర్), వి లక్ష్మీకాంతారావు (ఇందుర్తి)

నల్గొండజిల్లా: శ్రీ ఎడ్ల గోపయ్య (హుజూర్‌నగర్), వి పురుషోత్తమరెడ్డి (రామన్నపేట), టి. లక్ష్మారెడ్డి (తుంగతుర్తి), శ్రీమతి రోజారమణి (ఆలేరు), కొండా లక్ష్మణ్ (దేవరకొండ), కె కాశింఅలీ (నల్లగొండ), పి హెచ్ గోపాలరెడ్డి (నకిరేకల్లు), ఎ కాశీనాథరావు (హుజూర్‌నగర్), కృష్ణారెడ్డి (మిర్యాలగూడా), జి నారాయణరెడ్డి (పెద్దవూర), ఎం లక్ష్మయ్య (దేవరకొండ)

మెదక్ జిల్లా: ఆర్ వెంకటేశ్వరరావు (మెదక్), ఎం కొండారెడ్డి (జహీరాబాద్), పి. జగన్నాథరావు (నర్సాపూర్), ఆర్ నరసింహారెడ్డి (రామాయంపేట), కాజా మొహిద్దీన్ (దౌల్తాబాద్), పి వి రాజేశ్వరరావు (సిద్దిపేట)

ఢిల్లీనుండి పి టి ఐ వార్తాసంస్థ [illegible] ఈ రెండవ జాబితా పేర్లుకూడా వున్నాయి

నెల్లూరుజిల్లా కావూరు ఎస్ పి సుబ్బారెడ్డి, చిత్తూరుజిల్లా నగరి కె గోపాలనాయుడు, కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ యస్ జయరాజు, కోడుమూరు డి సుందరయ్య, మహబూబ్ నగర్ జిల్లా ఆలంపూర్ డి మురళీధరరెడ్డి, హైద్రాబాదు జిల్లా పటేర్‌గట్టి మహమూదేగం, నిజామాబాద్ జిల్లా పోచారం కె వి రెడ్డి

కరంగల్ జిల్లా ఘిరిలాల్ మహమ్మద్ కమలుద్దీన్ అహమ్మద్, మాజీ పత్రి శ్రీమతి కె కనకదుర్గమ్మ

విజయవాడలో కేంద్ర గోదాముల సంస్థ గిడ్డంగి

ఇందుకై భవనం, భూమి కొనాలని నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 8

విజయవాడలో ఒక గోదాముని స్థాపించేందుకై కొంతభూమిని, ఒక భవనాన్ని కొనాలని కేంద్ర గోదాముల కార్పొరేషన్ నిర్ణయించింది

కేంద్ర గోదాముల కార్పొరేషనకు ఆంధ్రలో ఇదివరకే పది పట్టణాల్లో గోదాములున్నాయి.

ఇది కాక మధ్య ప్రదేశ్‌లో మరో నాల్గు, మైసూరులో ఒకటి, ఒరిస్సాలో ఒకటి, కొచ్చిన్ పోర్టులో ఒకటి గోదాములు నిర్మించాలని నిర్ణయించారు

ఇవన్నీ స్థానికమైన తరువాత కేంద్ర గోదాముల కార్పొరేషనకు దేశంలో స్వంతంగా 54 గోదాములుంటాయి

హైద్రాబాద్ నుండి నాగార్జున డాంకు లగ్జరీకోచ్ సర్వీస్

హైద్రాబాద్, డిసెంబరు 2

ఆంధ్రప్రదేశ్ యాత్రీకుల బ్యూరో హైద్రాబాద్ నుండి నాగార్జునసాగర్ ఆనకట్టవద్దకు లగ్జరీకోచ్ సర్వీసును ప్రవేశపెట్టింది

హైద్రాబాదు నుండి నాగార్జున సాగర్‌కు వెళ్ళిరావడం, ఒక భోజనం, కెండుపార్టు టి - టిటిన్నిటికీ కలిసి మొత్తం రు 14/- ల వసూలుచేస్తారు

ప్రతిరోజు హైద్రాబాదు నుండి నాగార్జునసాగర్ డాంవద్దకు 20 నేల మంది యాత్రికులు వెళ్ళుతుంటారనీ, వీరిలో విదేశయాత్రీకులుకూడా అనేకులున్నారనీ, ప్రభుత్వ సమాచారశాఖ సంగా నిన్న ప్రారంభోత్సవం చేశారు

డైరెక్టరు తెలియ చేశారు

ఈ సర్వీసుకు రాష్ట్ర ప్రణాళికా మంత్రి శ్రీ పిడకల రంగారెడ్డి లాంఛనంగా నిన్న ప్రారంభోత్సవం చేశారు

ప్రజానీకం అందుబాటులో లేకుండా వున్న వైద్య చికిత్స

విజయవాడ వైద్యుల సమావేశంలో వైద్యశాఖ డైరెక్టరు ప్రసంగం

విజయవాడ, డిసెంబరు 8

వైద్యం సామాన్యుల అందుబాటులో లేకుండాపోతున్నదనీ, డాక్టర్లదగ్గరకు వెళ్ళి చికిత్స చేయించుకోవడానికి ఖర్చు విపరీతంగా పెరిగిపోతున్నదనీ ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ డైరెక్టరు మేజర్ కె యస్ రావు నేడు విజయవాడ వైద్యసంఘం 22వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు

ఈ వ్యయాన్ని ఎలా తగ్గించాలో డాక్టర్లు ఆలోచించాలని శ్రీ కె యస్ రావు అన్నారు

శ్రీ రావు తన ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు

"నేడు మనం పౌష్టికాల పట్టీని పరిశీలించిచూస్తేయే, చాలా ఖరీదయిన మందులు అందులో కనిపిస్తాయి వాస్తవంలో నేటిని వాడవలసిన అవసరంలేదు పౌష్టిక విశ్రేషణ సహకారంలో డాక్టర్లు బాగా పని చేసే మందులను ప్రజలకు చౌకగా లభ్యమయ్యేటట్లు చేయవచ్చు

జాతీయ ప్రజారోగ్య సర్వేను ఏర్పాటు చేయటం చాలా ఇబ్బందులతో కూడుకొన్న పని అందుకు తగినంతమంది వైద్యులులేరు ఆసుపత్రులు లేవు మందులూలేవు

బ్రిటన్, సోవియట్ దేశాలలో వైద్య వృత్తిని జాతీయంచేశారు ఇతర పాశ్చాత్యదేశాల్లో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలవల్ల అత్యధిక సంఖ్యాకులు చౌకగా చికిత్సపొందే ఏర్పాట్లు చేశారు

భారతదేశంలో ప్రభుత్వ ఆసుపత్రులతోడు ప్రైవేటు డాక్టర్లు వైద్య రంగంలో ప్రధాన పాత్ర వహిస్తున్నారు అభ్యసనశాలలో ఇప్పుడు వైద్య వృత్తిని జాతీయంచేసే అవకాశంలేదు

పట్టణ జనాభాలో 25శాతం నుండి కలకు ఒక రూపాయిచొప్పున వసూలు చేయడంద్వారా ఒక సహకార వైద్య సర్వీసుల పథకం అమలుజరిపే విషయం మీరు ఆలోచించాలి విజయవాడలో ఇలాంటి సర్వీసును ప్రయోగాత్మకంగా అమలుజరపవచ్చునని భావిస్తున్నాను

మద్రాసు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ టి. వి యస్. చలపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వం రహస్యంగా పోలియోమందు ఇతోధికంగా దిగుమతిచేసి ఇదివరకే ఒకవేళ పోలియోమందు తీసుకొన్న పిల్లలకు రెండవదఫా మందిచ్చిపోలియో వ్యాధి వ్యాప్తినుండి వారిని రక్షించాలని కోరారు

సభకు డా ఇ శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు

డా చాగంటి సూర్యనారాయణ మూర్తి, కీ శే శ్రీ కె నాగయ్య చౌదరిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు

15 సంవత్సరాలుగా స్మారకం లేకుండా వున్న యువతి

లండన్, డిసెంబరు 8

28 సంవత్సరాలు గల మిస్ కరోనిలా అనే ఒక పైలెట్టుకు చెల్లిచే నష్టపరిహారాన్ని బ్రిటిష్ అప్పీలుకోర్టు నేడు 5 వందల పౌనులు తగ్గించింది

ఒక రోడ్డుప్రమాదంలో తమె కలకు గాయం తగిలి స్మృతి తప్పింది గత 1287 రోజులుగా ఈమె అలాగే స్మృతిలేకుండా ఆసుపత్రిలో ఉంది ఒక మనిషి ఇన్నాళ్ళు స్మారకం లేకుండా వున్న ఘటన చరిత్రలోనే ఇంకా కలదేమో

ఈమె జీవితాంతం కరకూ ఇలాగే స్మృతిలేకుండా వుంటుందని వైద్యులు అంటున్నారు

ఐడిపిల్లలకు మధ్యాహ్న భోజనం

ఆరోగ్యకమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, డిసెంబరు 8

6-11 సంవత్సరాల మధ్య వయస్సుగల ఐడిపిల్లల కందరికీ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడానికి రక్షణ చర్యలు తీసుకోవాలని పాఠశాలల ఆరోగ్యకమిటీ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది ఈ పిల్లలసంఖ్య 4 కోట్లుంది కమిటీ నివేదిక నేడు కేంద్ర ఆరోగ్యమంత్రికి కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి రేణుకా దేవి అందజేసింది

తమిళనాడ్ కమ్యూనిస్టు అభ్యర్థులు

మొదటి జాబితా విడుదల

మద్రాసు, డిసెంబరు 8

తమిళనాడ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎన్నికలకు తమిళనాడ్ కమ్యూనిస్టుపార్టీ తన అభ్యర్థుల మొదటి జాబితాను నేడు విడుదల చేసింది తతిమ్మా పేర్లను తరువాత ప్రకటిస్తారు

ప్రస్తుతానికి 26 శాసనసభ స్థానాలకు, కూడుకు పార్లమెంటు స్థానాలకు అభ్యర్థుల పేర్లను విడుదల చేశారు

రేపే శాసనసభ స్థానాలకు, 10 లోక్‌సభ స్థానాలకు పోటీ జరుగనున్నది ప్రస్తుతానికి పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తోంది ఇతర పార్టీలతో జరుగుతున్న సంప్రతింపులు పూర్తి అయినతరువాత తతిమ్మా సీట్లు విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు

మద్రాసు శాసనసభలో 205స్థానాలున్నాయి పార్లమెంటుకు 41 స్థానాలున్నాయి

లోక్‌సభకు నేడు ప్రకటించబడిన మూడు పేర్లలో శ్రీ కె టి కె తంగమణి (మదురై), శ్రీమతి పార్వతి కృష్ణన్ (కోయంబత్తూరు), శ్రీ ఆనందన్ నంబియార్ (తిరుచునాపల్లి) వున్నారు

మొదటి యిద్దరూ ప్రస్తుతం లోక్‌సభ సభ్యులే

శాసనసభకు ఈ క్రింది 26 పేర్లను ప్రకటించారు

శ్రీ యు కు అ జి యస్ మణి, ఫ్రాన్సిస్, ఎ నల్లకిరుష్ణన్ అళగిరిసామి, యస్ మత్తుస్వామి, యస్ మన్నుమగం, యస్ అళగిరిసామి (రాజపాలెం), యస్ శంకరయ్య, శ్రీమతి కె పి. జానకమ్మాళ్, వి మదన్ గోపాల్, యస్ వెంకటసామి, పి నీలకోపన్, ఆర్ రామరాజ్, యస్ కళ్యాణసుందరం, కె. యస్ రామస్వామి, ఎ. మహమ్మద్ సామి, పి అర్ధనారి, పి కె కరణ్ రాజ్, యస్ కె పుట్టుస్వామి, హెన్రీ విన్సెంట్, కె. కెల్లింగిరి, యస్. మారుతి పలవ, అప్పు, కె యస్ చిన్నయన్, వి యస్ వేణుగోపాల్, పి. కె మణిక్కమ్

ఓబ్రిన్‌పై పాశ్చాత్య దేశాల ఒత్తిడి

డబ్లిన్, డిసెంబరు 8

కాంగోలో విరాసత కార్యకలాపాలపట్ల బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియంల ఆసక్తిదారుల ధోరణికి నిరసనగా, కాంగోలో విరాస ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరించిన ఓబ్రిన్ రాజీనామా యిచ్చారు

(ఈ వార్త క్లుప్తంగా నిన్న నే యిచ్చాం - సం)

ఓబ్రిన్ తన ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు

"కాటంగా నుండి విదేశీ సైనికులు, విదేశీ సైనిక సలహాదారులు వెళ్ళిపోవాలనే భద్రతాసంఘం తీర్మానం నేడు అమలుజరగకుండావున్నది

"బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం దేశాల సహాయంతో కాటంగా అధ్యక్షుడు షోంబే, విరాస వ్యతిరేక చర్యలకు పూనుకొన్నప్పుడు, విరాస అతనిపై ప్రతీకారచర్యలు తీసుకోవలసివచ్చింది అప్పటినుండి సైనికులు కాటంగా నన్ను పదవినుండి తొలగించాలని మరింత తీవ్రంగా పట్టుబట్టారు అందుకై విరాసలో ఒత్తిడి ప్రారంభించాయి ఈ విషయంలో విరాసలోని బ్రిటిష్ ప్రతినిధివర్గం మరీ విచ్చలవిడిగా ప్రవర్తించింది

నన్ను ఇక్కడ వుండకుండా చెయ్యాలనేది వీరి తక్షణ లక్ష్యం అంతేకాక భద్రతా సంఘం తీర్మానమేలాపున్నప్పుడు, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు వ్యతిరేకిస్తున్నప్పుడు, కాటాని అనులజరపడం తమ శ్రేయస్సుకు మంచిదికాదనే అభిప్రాయం విరాస సిబ్బందిలో కలుగకేయాలనివీరితలంపు"

సోవియట్ యూనియన్ తన వీటోఅధికారం ఉపయోగ అవసరంగా వినియోగిస్తున్నదని అంటున్నారు భద్రతాసంఘం శాశ్వతసభ్యుల్లో ఒకరు ఈ విధంగా వీటో అధికారం ఎక్కువగా వినియోగించడం విరాస భవిష్యత్తుకు ఎంత ప్రమాదకరమో, తమకు ఆమోదయోగ్యంగాని తీర్మానాలకు వ్యతిరేకంగా వీటోచేయడం, కాటాని అనులను ఆచరణలో వ్యతిరేకిస్తున్న ఇతర శాశ్వతసభ్యదేశాల చర్యలుకూడా అంత ప్రమాదకరమని ఓబ్రియన్ అన్నారు.

రేడియో సంఘ సభ్యత్వం

న్యూఢిల్లీ, డిసెంబరు 8

పార్లమెంటుసభ్యుడు శ్రీ మోటూరు సత్యనారాయణకు ఆలిండియా రేడియో మద్రాసు స్టేషన్ ప్రోగ్రామ్ సలహా సంఘం సభ్యత్వం మరో రెండేళ్ళపాటు పొడిగించడానికి నిర్ణయించినట్లు కేంద్ర అధికార పత్రికా ప్రకటన తెలుపుతోంది

'శాంతిసేన' ప్రయోజనంపై నెహ్రూ సందేహం

జాతీయ, అంతర్జాతీయ సమస్యలను అది పరిష్కరించజాలదని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 8

జాతీయ అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించ దానికి సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఏర్పాటు చేసిన "శాంతి సేన" పద్ధతి శాంతియుతమైన చర్యగా భావించవచ్చునా అన్న ప్రశ్నకు ప్రధాని నెహ్రూ ఖచ్చితమైన సమాధానం చెప్పలేదు

"శాంతిసేన" దళం సుద్దేశించి ప్రధానినెహ్రూ నేడు మాట్లాడుతున్న సందర్భంలో ఈ ప్రశ్న ఎదురైంది

తన ప్రసంగంలో శ్రీ నెహ్రూ ఇలా అన్నారు

"శాంతిసేన విషయమై లోకంలో ఘర్షణ ఉన్నది ఒక విషయం మాత్రం స్పష్టం. అదేమిటంటే భారతదేశ సరిహద్దు సమస్యగాని, గోవాసమస్యగాని శాంతిసేన ద్వారా పరిష్కరింపబడవు అలాగే కాంగో, అంగోలాలలోఉన్న ఇబ్బందులనుకూడా శాంతిసేన పరిష్కరించ జాలదు ఐతే ప్రజల మనస్సుల్లో మంచిని ఈ సేన రేకెత్తించ గలదు

ఏమైనా ఈ పద్ధతిని నేను నిండు మనస్సుతో బలపరచలేను నా ఆశీస్సులు మాత్రం అందజేయగలను నేటి ప్రపంచంలో శాంతిసేన పద్ధతి ఆచరణయుతమైందికాదు అయితే కొద్ది మోతాదులో అంతరంగికంగా ఏర్పాటైతే అది మంచిపద్ధతే గాంధీజీ కూడా యీ "శాంతిసేన"ను గురించి ఆలోచించారు కాని, ఇతర దేశాలతో భారతదేశానికి గల సమస్యలను గాని, భారత రక్షణ సమస్యలను గాని "శాంతిసేన" పరిష్కరించాలని ఆయన కోరుకోలేదు ఏదో అంతరంగికంగా కొద్ది ఉపయోగానికి మాత్రమే అవసరమని గాంధీజీ తలపోశారు

"శాంతిసేనకు" నేను అభిప్రాయపడినట్లున్నానంటే నన్ను అపార్థం చేసుకోకూడదని నేను మరీ మరీ కోరుకున్నాను

దేశ ప్రధాన మంత్రిగా నేనీ పద్ధతిని పూర్తిగా అంగీకరించజాలనని ఎందుకంటే దాంతో సంబంధాలు పెట్టుకొంటే ప్రధానమంత్రిగా ఎతరూ ఉండలేరు. దానర్థం నేనేదో ప్రధాన మంత్రిగా ఉండాలని కోరుకొంటున్నాను కనుక వ్యతిరేకించడం కాదు భారతదేశ పౌరుడుగా కూడ ఆ పద్ధతిని నేను పూర్తిగా అంగీకరించలేను"

అంతకు ముందు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రసంగిస్తూఇలాఅన్నారు

"ఏసమస్యనూ సైనికచర్యల ద్వారా పరిష్కరించుకోవాలనే దృక్పథం కూడదు అలాంటి ధోరణికి వ్యతిరేకంగా, గట్టిగా నిలబడి మాట్లాడవలసిన అవసరమున్నది

వాస్తవానికి అవాస్తవికంగా కనుపించవచ్చు చైనా, గోవా, పాకిస్తాన్ సమస్యలన్నాయి కనుక శాంతియుత పద్ధతి పనికిరాదని భావించవచ్చు కాని సరిగ్గా ఇలాంటి సమయాల్లోనే మనం శాంతియుత పద్ధతులను గురించి నొక్కి చెప్పకోవాలి"

భారత - పాకిస్తాన్ చర్చల్లో ఒప్పందం

ఆచరణ సంఘం

కరాచీ, డిసెంబరు 8

భారత - పాకిస్తాన్ చర్చల్లో ఒప్పందం క్రింద ఏర్పడ్డ "ఆచరణ సంఘం" తరువాత సమావేశం డిసెంబరు 11 న కరాచీలో జరుగనున్నది ఈ సంఘం, అప్పుడప్పుడూ తాను తీసుకున్న నిర్ణయాల అమలు విషయమై జ

రేడియో

బుధవారం, డిసెంబరు 6
శక 1883 మార్గశిర 15

విజయవాడ

357.1 మీ. (840 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని (హై. 5), 6-55 ప్రసారతరంగిణి, 7-0 తె. వా., 7-15 సంగీతశిక్షణ; 7-30 హైద్రాబాద్‌వార్తలు, 8-0 ఆం. వా; 8-15 సీ. వా., 8-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 10-30 క్రికెట్ కామెంటరీ, 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికులకు; 1-0 మహిళా సమాజం (హై. 5), 1-30 రేడియో సంగీత గోష్ఠి, 1-50 తె. వా., 2-0 క్రికెట్ కామెంటరీ, 5-5 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. కార్యక్రమం, 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వా., 7-15 గ్రామస్థులకు; 7-30 వార్తాచిత్రాల సమీక్ష, 7-40 వి. రా. మ. సంగీతం, 7-45 లలితసంగీతం, 8-0 తెల్లవారింది. నాటిక; 8-30 ఆకాశవాణి వాద్యబృందం, 8-55 ఆంగ్లమున, 9-0 ఆం. వా., 9-15 లలిత సంగీతం; 9-30 ఆంగ్లమున, 9-50 మిట్టపొడ్డి సత్యవతి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - ఎ.

405.4 మీ. (740 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని - తాళ్ళపాక పెద తిరుమలయ్యగారి కవన గేయాలు, 6-55 కార్యక్రమ వివరణ, 7-0 తె. వా; 7-15 సంగీత శిక్షణ; 7-30 ద్వారం దుర్గాప్రసాదరావు. వయోలిన్, 8-0 ఆం. వా., 8-15 సీ. వా; 8-30 హిందుస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 10-30 క్రికెట్ కామెంటరీ; 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నతపాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికులకు; 1-0 మహిళా సమాజం: స్త్రీల కార్యక్రమం; 1-30 ఖయాల్, 1-50 తె. వా; 2-0 హై. వి. కథ, 2-10 ఉ. వా; 2-20 హై. వి. కథ, 2-30 క్రికెట్ కామెంటరీ; 5-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-30 క్రికెట్ కామెంటరీ; 5-5 ప్రసార సమాప్తి.

5-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం. కార్యక్రమం [illegible] 7-15 [illegible] 7-30 [illegible] 8-0 [illegible] 9-0 ఆం. వా., 9-15 ఉ. వా., 9-30 ఆంగ్లమున (ఫీ 5), 9-50 [illegible] సంగీత. యం. కే. గానం, 10-0 వయోలిన్, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - బి

49.02 మీ. (6120 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 హై. ఎ. కథ, 6-45 ప్రసార సమాప్తి.

ప్రసారము I (తమిళభాష)

8-0 హై. ఎ. కథ, 8-45 ప్రసార సమాప్తి.

60.02 మీ. (7140 కిలోహెర్జ్)

మధ్యాహ్నం 10-30 హై. ఎ. కథ, 12-10 క్లారినెట్. షేక్ హుస్సేన్ హైదరాబాద్, 12-30 హైద్రాబాద్ ఎ. కథ, 2-0 ద్వారం దుర్గాప్రసాదరావు: వయోలిన్, 2-30 హై. ఎ. కథ; 3-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలోహెర్జ్)

సాయంత్రం: 3-30 హై. ఎ. కథ, 5-5 ప్రసార సమాప్తి

6-0 హై. ఎ. కథ, 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వా., 7-15 గ్రామస్థులకు; 7-30 హై. ఎ. కథ, 9-15 సంగీత సాధన గీతాలు, 9-30 హై. ఎ. కథ; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.5 మీ. (1420 కిలోహెర్జ్)

ఉదయం: 6-45 సుప్రభాతగీతం; 7-0 తె. వా.; 7-15 వాద్యగోష్ఠి, 7-30 సం. ఎ. కథ; 8-0 ఆం. వా., 8-15 ప్రసార సమాప్తి.

211.5 మీ. (1420 కిలోహెర్జ్)

మధ్యాహ్నం: 12-0 కార్మికులకు (తమిళం) 12-30 సం. ఎ. కథ, 1-0 కదంబం; 1-30 ఆం. వా.; 1-40 గీత సంధ్య, 1-50 తె. వా., 2-0 మధుర గీతం; 2-10 ఉ. పాఠశాలలకు; 2-40 ప్రసార సమాప్తి.

211.5 మీ. (1420 కిలోహెర్జ్)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లము); 6-0 ఆం. వా.; 6-5 సం. ఎ. కథ, 6-15 కార్యక్రమ వివరణ (తమిళం), 6-20 కదంబం, 7-0 తె. వా.; 7-15 బృందగానం, 7-30 సంగీత సూ., 7-45 మన ఆదర్శాలు; 8-0 తెల్లవారింది. నాటిక (వి. 5), 8-30 రంగనాథ రాజు గోపాలన్: వీణ; 9-0 ఆం. వా.; 9-15 ఆంగ్లమున; 9-35 వాద్య సంగీతం; 9-50 ఆంగ్లమున (ఫీ 5), 9-45 పాశ్చాత్య సంగీతం; 10-30 ప్రసార సమాప్తి.

హైవేస్ కార్మికుల ఎడ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

డిసెంబరు 10 వ తేదీన కార్మికులు నిరసన ప్రదర్శనలు జరపాలని పిలుపు

హైదరాబాద్, నవంబరు 30

హైవేస్ కార్మికులయెడ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా డిసెంబరు 10 వ తేదీన నిరసన ప్రదర్శనలు జరపాలని ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వేమూరిపల్లి హనుమంతరావు గారు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అందులో ఇలా వుంది

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాను నిర్వహిస్తున్న పరిశ్రమలలోను, ఎస్టాబ్లిష్‌మెంట్లలోను గల కార్మికుల పని పరిస్థితులను బాగుపరచుటగానీ, జీతాలను పెంచుటగానీ, న్యాయదృష్టిని ప్రదర్శిస్తుందో లేక కార్మికులను ప్రత్యేక చర్యలకు దింపి వారిపై జులుం ప్రయోగించి కైంకర్య పంపుతుందో చూడాల్సివుంది. ఏమి, జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సివుంటుంది.

హైవేస్ వర్కర్లు ప్రభుత్వపు ఈ నిర్లక్ష్యపు వైఖరిని బ్రద్దలుకొట్టుటకు, తమ హక్కుల రక్షణకు సంసిద్ధంకావాలని హెచ్చరిస్తున్నాను. ఇందుకు తొలిదిగా డిసెంబరు 10 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరపాలనీ, హైవేస్ పనివారందరూ యూనియన్‌లో సభ్యులుగా చేరి తమ సంఘాన్ని బలపర్చుకుని భవిష్యత్తులో జీర్ణ శాలిమైన సమ్మె పోరాటానికి సూదా సంసిద్ధం కావాలని కోరుతున్నాను. మన ప్రధానమైన కోర్కెలు కార్మికుల జీతాలు పెంపుదల; 8 సంవత్సరములపై సర్వీస్ గల వారందరినీ పర్మనెంటు చేయుట, కార్మిక చట్టములను అమలుజరుపుట.

హనుమంతరావు కమిటీ సిఫార్సులను గాని, పే-కమిటీ సిఫార్సులను గాని ప్రభుత్వం వీరికి వర్తింప జేయలేదు. చట్టబద్ధమైన యిన్సెంటివులనీయకున్న కనీసజీతాలను కూడా ప్రభుత్వం గత 8 నెలలనుండి వీరికి యివ్వటంలేదు.

తమ ఈ అధ్వాన్న పరిస్థితిని బాగు పర్చుకొనుటకు కార్మికులు గత 5 సంవత్సరాలుగా ఎడతెగని అందోళన చేశారు. ఊరేగింపులు, సమ్మెలు, నిరాహార దీక్షలు జరిపారు. కండల సూచనలను కల్పుకున్నారు. కూడల పార్టీ అధికారులను కల్పుకుని విన్నవించుకున్నారు. కానీ, ప్రభుత్వం కదలదు. సోషలిస్టు సమాజ నిర్మాణంలో ప్రభుత్వపు పనివారల యెడ్డ ప్రభుత్వపు నిర్లక్ష్య వైఖరి మారదు.

ప్రభుత్వపు యీ నిర్లక్ష్య వైఖరివల్ల కర్మాగారాలలో ప్రభుత్వపు కార్మికుల యెడ విశ్వాసం సడలింది. పనిలో ఉత్సాహం తగ్గింది. గత పదేండ్లుగా తమ జీతాలను పెంచక, సర్వీసును గుర్తించక, 25, 30 యేండ్లు పనిచేసి పనిలోలంలో చచ్చిన భృతి యివ్వని ప్రభుత్వమును కాలిచేరుంటే చస్తేలేనే నిస్పృహలోకి యీ కార్మికులు వచ్చారు.

రాష్ట్రంలో ప్రభుత్వ పనివారల యెడ్డ ప్రభుత్వపు నిర్లక్ష్య వైఖరివల్ల పర్మనెంటు కాని కార్మికులు ఇదేరకమైన అనుభవాలు పడుతున్నారు.

ప్రభుత్వపు యీ నిర్లక్ష్య వైఖరివల్ల పర్మనెంటు కార్మికులలో ప్రభుత్వపు కార్యాలయాలు యెడ విశ్వాసం సడలింది. పనిలో ఉత్సాహం తగ్గింది. గత పదేండ్లుగా తమ జీతాలను పెంచక, సర్వీసును గుర్తించక, 25, 30 యేండ్లు పనిచేసి పనిలోలంలో చచ్చిన భృతి యివ్వని ప్రభుత్వమును కాలిచేరుంటే చస్తేలేనే నిస్పృహలోకి యీ కార్మికులు వచ్చారు.

హైద్రాబాద్, మెదక్ జిల్లాల కార్మికులు ప్రభుత్వభవనాలముందు నిరాహార దీక్ష బూనాలని తీర్మానాలు చేసుకున్నారు. మిగతా డివిజన్ల వర్కర్లు డివిజనల్ యింజనీర్ల ఆఫీసులవద్ద పైకాయింపుసమ్మె కొనసాగించాలనే నిర్ణయానికి వస్తున్నారు.

ఈ పరిస్థితులలోనైనా ప్రభుత్వం కదలి యీ కార్మికుల పని పరిస్థితులను బాగుచేసి, జీతాలను పెంచి, న్యాయదృష్టిని ప్రదర్శిస్తుందో లేక కార్మికులను ప్రత్యేక చర్యలకు దింపి వారిపై జులుం ప్రయోగించి కైంకర్య పంపుతుందో చూడాల్సివుంది. ఏమి, జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సివుంటుంది.

హైవేస్ వర్కర్లు ప్రభుత్వపు ఈ నిర్లక్ష్యపు వైఖరిని బ్రద్దలుకొట్టుటకు, తమ హక్కుల రక్షణకు సంసిద్ధంకావాలని హెచ్చరిస్తున్నాను. ఇందుకు తొలిదిగా డిసెంబరు 10 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరపాలనీ, హైవేస్ పనివారందరూ యూనియన్‌లో సభ్యులుగా చేరి తమ సంఘాన్ని బలపర్చుకుని భవిష్యత్తులో జీర్ణ శాలిమైన సమ్మె పోరాటానికి సూదా సంసిద్ధం కావాలని కోరుతున్నాను. మన ప్రధానమైన కోర్కెలు కార్మికుల జీతాలు పెంపుదల; 8 సంవత్సరములపై సర్వీస్ గల వారందరినీ పర్మనెంటు చేయుట, కార్మిక చట్టములను అమలుజరుపుట.

హైవేస్ కార్మికుల కనీస వేతనాల అమలులో జాప్యం

విజయవాడ, నవంబరు 30

హైవేస్ శాఖలో పనిచేసే రోడ్డు గ్యాంగు రివిన్యూ జమాదార్లు, మేస్త్రీలు, డ్రైవర్లు, క్లీనర్లకు కనీసవేతనాలను నిర్ణయిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 196 మార్చి 2 వ తేదీ గెజిట్‌లో ప్రకటించినప్పటికీ, దీనిని గెజిట్‌లో విడుదల చేసి ఇంజనీర్ (హైవేస్) డివిజనల్ యింజనీర్లు సెప్టెంబరు 18 వ తేదీన సర్కులర్ జారీచేసినప్పటికీ ఇదేతేదీనాడు అమలు జరుపలేదు.

రోడ్డుపనులకు యిచ్చే గ్రాంటులలో ఈ సంవత్సరం కోతపెట్టిందనీ, అందుకల్లా డబ్బు లేదనీ, ఇప్పటికంటే రిట్రెంచ్‌మెంటు చేయాలనీ అంటుందనీ లేదా ఈ అదనపు ఖర్చును ప్రభుత్వం అంగీకరిస్తూ ఉత్తరువులు జారీచేయవలసి ఉంటుందనీ డివిజనల్ ఇంజనీర్లు అభిప్రాయ పడుతున్నట్లు తెలిసింది.

అయితే, గ్రాంటులు తగ్గించింది, కోత పెట్టింది కాపిటల్ పనులకు. కాని మెయిన్ టెనెన్సు పనులకు గ్రాంటులు అన్నాయి. అటు వంటప్పుడు రిట్రెంచ్‌మెంటు చేయవలసిన అవసరము ఏమాత్రమూ లేదు. గ్రాంటులు తగ్గితే క్రొత్తగా ఉద్యోగాలు ఎందుకు ఇవ్వవలసి వచ్చింది? ఆఫీసు చేరేటప్పుడు "హాండ్ సుమాస్తాలు, సూపర్ వైజర్లు అదిగాక ఖాళీ కారిన రిటైర్ అయిన తర్వాత మేస్త్రీలుగా ఎందుకు నియమించి, ఆఫీసుల్లో పనిచేయిస్తున్నారు? అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి

బజారు ధరలు

విజయవాడ, డిసెంబరు 4

(మధ్యాహ్నం గం. 1 వరకు)

బంగారం	
నేలిమి పాట్లా 10 గ్రాములకు	128 25
మూసా "	122 00
నగరము 8 గ్రాములకు	100 00
వెండి: 1 కిలోగ్రాం	209 00
10 గ్రాములకు	2 15
ధాన్యం (కొత్తవి)	
24 సెంబరు (75 కే)	38 00
వంకాయలు	31 50
అక్కుళ్లు	28 50
తమలపాకు	"
బియ్యం (కొత్తవి)	
24 సెంబరు (75 కే)	74 00
వంకాయలు	66 00
అక్కుళ్ళు	61 00
తమలపాకు	"
అపరాలు	
పెసలు (100 కే)	64 00
కందులు (100 కే)	85 00
నల్లశెనగలు [మూసాలి]	51 00
పచ్చశెనగలు 280	47 00
శెనగలు (వంకాయ) 928.	45 00
ఉలవలు 1 కిలో (405) 28/-	80 00
ఉలవలు (100 కే) 82/-	44 00
అలసందలు (758)	52 00
పంచదార (ఉయ్యూరు)	107 00
కొబ్బరినూనె డబ్బా 1½ సు	41 25
బెల్లం 10 కే 9 75	9 25
బెల్లం 11 20 కే. 8 50	5 50
మిర్చి 10 కే (కొత్త) 22/-	26 00
నీరుల్లి 1 88	2 25
చింతపండు (108) 9 00	12 00
నువ్వులనూనె " సు.	24 00
వేరుశెనగపప్పు జగ్గయ్యపేట బోడాడ	75 00
వేరుశెనగనూనె 10 కే	18 60
నేతి 70 కిలోగ్రాములు	24 50
[illegible] 1000 210/-;	246, 280
నూనెలు 100	21 00
మిరా పొరడ్డ	12 00
తమలపాకు 2 వ పట్టు	12 00
3 వ పట్టు	14 00

విజయవాడ విశేషాలు

టాక్సీల రిజిస్ట్రేషన్

విజయవాడ, డిసెంబరు 1

విజయవాడ పట్టణంలో లైసెన్సులు లేకుండా తిరుగుతున్న టాక్సీలను పట్టుకొనేందుకు స్థానిక పోలీసులు సాగించిన దాడి ఫలితంగా 29 మంది టాక్సీ యజమానులు తమ టాక్సీలను రిజిస్టరు చేయించుకొంటామని తిరుగుతటానికి సిద్ధపడ్డారు. ఆ విధంగానే ఆ 29 టాక్సీలు పబ్లిక్ టాక్సీలుగా రిజిస్టరు చేయించడమైంది. అలాంటి వింతా 12 టాక్సీలున్నాయి

వించిపేట యువజన మహాసభ

విజయవాడ, నవంబరు 29

శ్రీ అబ్దుల్ ఖుద్దూస్‌గారి అధ్యక్షతన, వించిపేట (విజయవాడ) 7, 12, 13, 14 వార్డులలోని పదవకుండిరాల కార్యకర్తల సమావేశం మొన్న రాత్రి జరిగింది

శ్రీ మహ్మద్ గౌస్ గత ఆరు మాసాలనుండి యువజన సంఘం కోసం కృషిని తెలియజేశారు.

కృష్ణాజిల్లా యువజన సంఘం అధ్యక్షులు శ్రీ శీరపు అప్పారావు గారు, ఎన్నికలలో కులమత శక్తులను వ్యతిరేకించగానూ, స్వేచ్ఛగా ఓటర్లు తమ హక్కును వినియోగించుకొనేటట్లు యువజనులు కృషిచేయాలని ఉద్బోధించారు.

ఈ సాలును కార్మికులయువజన సంఘం సమావేశ డిసెంబరు 10 వ జరపాలని నిర్ణయించి, అందుకుగాను శ్రీతేమని సంజీవరావుగారి అధ్యక్షతన 15 మంది సభ్యులు గల ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు.

కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎన్నికలు

విజయవాడ, డిసెంబరు 1

విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎన్నికలు శ్రీ కిడాంబి చక్రవర్తిగారి అధ్యక్షతన జరిగాయి

శ్రీ తుడ్వుగంటి బాలసిరరాఘవయ్య, శ్రీ కాని శంకరత్నం ఎం ఎల్ ఏ, శ్రీ పేట బాపయ్య ఎం ఎల్. ఏ, శ్రీ తెలికెల సీతారామయ్య, శ్రీ పర్వతనేని వెంకటసుబ్బయ్య, శ్రీ అక్కిన మిల్లి సూర్యనారాయణరావుగారు అరిదం కనకసిరిభద్రరావు గారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు

శ్రీ తుడ్వుగంటి బాల సిరరాఘవయ్య, శ్రీ పెద్దన వెంకటసుబ్బయ్య, శ్రీ కిడాంబి చక్రవర్తిగారు లోన్సకమిటీ సభ్యులుగా ఎన్నికైనారు

కాఫీ, రిటైల్, కిరాణా వ్యాపారుల సంఘం

విజయవాడ, నవంబరు 30

విజయవాడ కాఫీ, రిటైల్ కిరాణా వర్తకుల సంఘపు అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో ఈ క్రిందివారు సూరిన గౌరవోద్యోగులుగా ఎన్నుకోబడినారు

అధ్యక్షులు. శ్రీ సోమిశెట్టి నరసింహారావు, ఉపాధ్యక్షులు శ్రీ నడుమూరు సుబ్బారావు, శ్రీ బచ్చు వెంకయ్య, శ్రీ కోట సుబ్బారావు, కార్యదర్శి: శ్రీ సుద్దాల రామలింగస్వామి, సంయుక్త కార్యదర్శి: శ్రీ కొనిపేటి వెంకటేశ్వరరావు, కోశాధికారి: శ్రీ పల్లపోతు శ్రీరామమూర్తి.

శ్రీ బచ్చు సుబ్బారావు, శ్రీ కృష్ణంశెట్టి రామబాబు గార్లను గౌరవ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

కేదారేశ్వరపేట యువజన సమావేశం

విజయవాడ, డిసెంబరు 1

కేదారేశ్వరపేట యువజన సర్వసభ్య సమావేశం నవంబరు 29 వ తేదీ శ్రీ జి. వెంకటరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది. 40 మంది యువకులు హాజరైనారు. శ్రీ యం. యస్. ఆర్. కృష్ణాగారు సంఘకృషిని వివరించారు.

తరువాత జిల్లా యువజన సంఘం అధ్యక్షులు శ్రీ శీరపు అప్పారావుగారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో యువకులు తమ శక్తులను ఓడించి, ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని కోరారు

ఈ క్రిందివారితో సూరిన కమిటీని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు. శ్రీ డి. నరసయ్య, ఉపాధ్యక్షులు శ్రీ ఎం సూర్యనారాయణ, కార్యదర్శి. శ్రీ జి. వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శి. శ్రీ డి భాస్కరరాజు, కోశాధికారి శ్రీ పి బాబిరాజు, సభ్యులు శ్రీయుతులు జి. సాంబయ్య, వడ్డ దాడిచేసి, కండక్టరుమీద, డ్రైవరుమీద కొట్టారు. కండక్టరువద్ద ఉన్న డబ్బు నుంచి కిందపడిపోగా, అందులో కొంత దొంగిలించారు గూండాలలో ఇద్దరు పట్టుబడినట్లు తెలిసింది. ఇంకొకరి వారంటు జారీచేయబడింది.

బిజయవాడ

అధికధరల దోపిడిని రక్షిస్తున్న కాంగ్రెస్‌ను ఓడించండి

శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ఉద్బోధ

జనగాము, నవంబరు 30

అధికధరల దోపిడీని కాపాడుతున్న కాంగ్రెసును ఓడించటమే ఎన్నికల్లో ప్రజల కర్తవ్యం కావాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణగారు వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ ప్రజల నుద్బోధించారు

జనగామ తాలూకా గోవర్ధనగిరి గ్రామంలో జనగాము బ్లాకు కమ్యూనిస్టుకమిటీ విస్తృతసమావేశం నవంబరు 26 న జరిగింది. సమావేశంలో బ్లాకు గ్రామాలనుండి 40 మంది ప్రతినిధులు పాల్గొన్నారు రాష్ట్ర కమిటీనుండి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, జిల్లా కమిటీనుండి శ్రీ ఎస్. రామనాథం, శ్రీ తీగల సత్యనారాయణరావుగార్లు సమావేశానికి హాజరైనారు. సమావేశంలో నేటి రాజకీయ పరిస్థితులపై ఎన్నికల ఎత్తుగడలనురించి విస్తృత చర్చ జరిగింది. నియోజకవర్గంలో ఎన్నికల ఖర్చుల నిమిత్తం కనీసం 7, 8 వేల రూపాయలు వసూలు చేయాలని నిర్ణయాలు తీసుకున్నారు

సూర్యాపేట తాలూకా చందుపట్ల గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ నిధికి వరికోతకోస్తున్న దృశ్యం
ముందువరుసలో కుడివైపున శ్రీ ఉప్పల మల్చూర్, ఎం. ఎల్ ఏ గారున్నారు

యీ సమస్యలను పరిష్కరించటానికి సిద్ధంగా లేదన్నారు. ప్రజా సమస్యలకై పోరాడి ముందుండేవారిని యీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

తర్వాత జనగాము బ్లాకు కమ్యూనిస్టుకమిటీ సభ్యులు శ్రీ డి. వి. గౌడ్ గారు మాట్లాడారు.

జనగాము పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ డి. నరహరిగారు బ్లాకు అభివృద్ధి పనులను వివరించారు.

నిడదవోలులో స్వతంత్ర అభ్యర్థి ఎన్నికల ప్రచారం

విస్తృత ప్రజాసమీకరణతో సఫల నిర్వహణ

నిడదవోలు, డిసెంబరు 2

కొవ్వూరు నియోజకవర్గ కమ్యూనిస్టు కార్యకర్తల, పెద్దల సమావేశం నవంబరు 30 న కొవ్వూరు సినిమాహాలులో శ్రీ భూపతి ఆదినారాయణగారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి 41 గ్రామాలనుండి మూడువేల మంది వచ్చారు. సభకు, వచ్చిన వారిలో [illegible] జిల్లాలోనున్న అన్ని సీట్లు వచ్చే అవకాశంవుందన్నారు.

తర్వాత శ్రీ గారపాటి సుబ్బారావు, జనాబ్ పాలూర్ బేగ్ సాహెబ్, కొవ్వూరు ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ జేగల కృష్ణమూర్తి, [illegible] మాట్లాడారు

తర్వాత అభ్యర్థి శ్రీ కోడూరి రాఘవయ్య మాట్లాడుతూ, నియోజకవర్గ పరిస్థితులను చూసి బయటికివచ్చి పనిచేయటమనుకున్నానని, కాంగ్రెసు అధికార దుర్వినియోగ [illegible] కక్షలు మిత్రులు నాయకులు మొదలగు పెద్దలు, విష్టుపార్టీ వారిలో కలిసి పనిచేసిన అవసరం వుందని [illegible] తమను, శ్రీమతి విమలాదేవి [illegible] పిందవలసిందిగా కోరారు.

రాత్రికి పసివేదల గ్రామంలో బహిరంగసభజరిగింది సభకు కొమ్మ ప్రజలు వచ్చారు సభలో గోపాల పంచాయతీ అధ్యక్షులు శ్రీ గెడ్డా నాయకులు, శ్రీ చిట్టూరి సుబ్బారావు, శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ నూకల బుచ్చిరాయుడు మొదలగు మాట్లాడారు గ్రామ యువజన సంఘం వచ్చిన ప్రజలకు గొప్ప అతిథి ఇచ్చి సభను ముగింపజేశారు. చోలు బ్లాకు కార్యదర్శి శ్రీ గారపాటి సత్యనారాయణగారి అధ్యక్షతన సభ ముగిసింది (వి.)

పాత్రికేయులు

పార్వతీపురం ఏజెన్సీలో ప్రభుత్వ ఆస్పత్రి అవశ్యకత

ఆర్యా,

పార్వతీపురం ఏజన్సీ సుమారు 40 వేల జనాభా కల్గియున్నది. వైద్య సౌకర్యాలు లేక సంవత్సరానికి వందలాది ప్రజలు రోగాలతో మరణించుచున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిని స్థాపించమని ప్రభుత్వానికి చాలాసార్లు సమర్పించుకొన్నారు శ్రీ భేదబత్తాయి కాశ్వారావు పచ్చిన షెడ్యూల్డు కమిషనుకు కూడా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంవారు ఉచితంగా ఆస్పత్రికి స్థలం యిచ్చుని అడుగగా, 4 ఎకరముల స్థలం కూడ మొండెం ఖిల్లలో యిచ్చుటకు ఏర్పాటు జరిగింది. కాని ప్రభుత్వం ఆస్పత్రి నిర్మాణము [illegible] ఆదుకోవడం లేదు. అందుచేత ఇలా [illegible] అక్రమాలు జరగకుండా ఎన్నికల [illegible] చూడాలి ఇట్లు,

మండపేటగాడి జానకిరామయ్య,
కార్యదర్శి, కరణపాలెం
నియోజకవర్గ కమ్యూనిస్టు [illegible]

వోటర్లను చేర్పించడంలో కుంభకోణం

ఆర్యా,

కంకిపాడు కాపువీధి నియోజకవర్గ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ చెన్నుపాటి రామకోటయ్యగారు విజయవాడ ఉత్తర నియోజకవర్గానికి చెందిన గుణదల గ్రామ వోటర్లను కంకిపాడు నియోజకవర్గానికి సంబంధించిన రామవరప్పాడు గ్రామంలో వోటర్లుగా చేర్చించారు.

చిత్తూరుజిల్లా చూసి 90 మందిని విష్టుకుండి తగ్గించబడినదిగా రామవరప్పాడు కమ్యూనిస్టు కార్యకర్తలు అభ్యంతరం తెలిపి వరప్రసాదులు విజయవాడ కలెక్టరుగారికి కాళ్ళ [illegible] చేశారు.

అట్టి బుక్కు తిరస్కరించిన ప్రకటించిన జాబితాలో రామవరప్పాడు గ్రామంలో తగ్గింపులు-సవరణలు అని అచ్చువేసి ప్రకటించారు

ఆదుకోక విజయవాడ కలెక్టరు నిర్లక్ష్యంపైన జిల్లా కలెక్టరుకు అప్పీలు చేయడం జరిగింది

జిల్లా కలెక్టరుకు అప్పీలుచేసిన తరువాత రామవరప్పాడు గ్రామ జాబితాలో 24 పేర్లు తగ్గిస్తూ మళ్ళీ మార్కు అంటించబడింది. మొదటు అచ్చయిన జాబితాలో తగ్గింపులు సవరణలు అని ప్రకటించడం, తదుపరి అప్పీలు తేలక ముందే 24 పేర్లు తగ్గిస్తూ ప్రకటించడం జరిగింది ఈ తంతు ఎలా జరిగిందని అందరూ ఆశ్చర్యపోతున్నారు. కాంగ్రెసు అభ్యర్థి పలుకుబడి చేయడం వల్లే జరిగిందని అనుకుంటున్నారు

కలెక్టరుగారు, జిల్లా కలెక్టరుగారి ఫిర్యాదులను పిలవకుండానే మినిహిన వరప్రసాదులను త్రోసిపేశారు తీసివల్ల కాంగ్రెసు అభ్యర్థి అక్రమంగా చేర్పించిన 66 పేర్లు జాబితాలో ఉండిపోయినాయి

కంకిపాడు గ్రామరలో కమ్యూనిస్టులు వోటర్లుగా చేర్చమని పెట్టిన 104 పేర్లను గ్రామ కార్యదర్శులు "గ్రామంలో లేకుండా వున్నారు కనుక" పరిశీలించి సవరణలు చేయడమే కాకుండా సాంకేతిక కారణాలమీద త్రోసిపేయడం జరిగింది.

అలాగే తోట్లవల్లూరు 50 వరప్రసాదులు త్రోసిపేశారు

తర్వాత అభ్యర్థి శ్రీ కోడూరి రాఘవయ్య మాట్లాడుతూ, నియోజకవర్గ పరిస్థితులను చూసి బయటికివచ్చి పనిచేయటమనుకున్నానని, కాంగ్రెసు అధికార దుర్వినియోగ [illegible] కక్షలు మిత్రులు నాయకులు మొదలగు పెద్దలు, విష్టుపార్టీ వారిలో కలిసి పనిచేసిన అవసరం వుందని [illegible] తమను, శ్రీమతి విమలాదేవి [illegible] పిందవలసిందిగా కోరారు.

రాత్రికి పసివేదల గ్రామంలో బహిరంగసభజరిగింది సభకు కొమ్మ ప్రజలు వచ్చారు సభలో గోపాల పంచాయతీ అధ్యక్షులు శ్రీ గెడ్డా నాయకులు, శ్రీ చిట్టూరి సుబ్బారావు, శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ నూకల బుచ్చిరాయుడు మొదలగు మాట్లాడారు గ్రామ యువజన సంఘం వచ్చిన ప్రజలకు గొప్ప అతిథి ఇచ్చి సభను ముగింపజేశారు. చోలు బ్లాకు కార్యదర్శి శ్రీ గారపాటి సత్యనారాయణగారి అధ్యక్షతన సభ ముగిసింది (వి.)

పార్వతీపురం ఏజెన్సీలో ప్రభుత్వ ఆస్పత్రి అవశ్యకత

ఆర్యా,

పార్వతీపురం ఏజన్సీ సుమారు 40 వేల జనాభా కల్గియున్నది. వైద్య సౌకర్యాలు లేక సంవత్సరానికి వందలాది ప్రజలు రోగాలతో మరణించుచున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిని స్థాపించమని ప్రభుత్వానికి చాలాసార్లు సమర్పించుకొన్నారు శ్రీ భేదబత్తాయి కాశ్వారావు పచ్చిన షెడ్యూల్డు కమిషనుకు కూడా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంవారు ఉచితంగా ఆస్పత్రికి స్థలం యిచ్చుని అడుగగా, 4 ఎకరముల స్థలం కూడ మొండెం ఖిల్లలో యిచ్చుటకు ఏర్పాటు జరిగింది. కాని ప్రభుత్వం ఆస్పత్రి నిర్మాణము [illegible] ఆదుకోవడం లేదు. అందుచేత ఇలా [illegible] అక్రమాలు జరగకుండా ఎన్నికల [illegible] చూడాలి ఇట్లు,

మండపేటగాడి జానకిరామయ్య,
కార్యదర్శి, కరణపాలెం
నియోజకవర్గ కమ్యూనిస్టు [illegible]

సభలు సమావేశాలు

మచిలీపట్టణం నియోజకవర్గ కమ్యూనిస్టు పార్టీ సర్వసభ్య సమావేశం డిసెంబరు 10 వ తేదీ ఉదయం 10 గంటలకు మచిలీపట్టణంలో జరుగుతుంది.

* * *

నిడుమోలు నియోజకవర్గ కమ్యూనిస్టు సభ్యుల, గ్రామ యూనిట్ కార్యదర్శుల సమావేశం 10-12-61 వ తేదీ పగలు 11 గంటలకు ఘంటసాలలో శ్రీకుర్రపల్లి సుబ్బారావుగారి ఇంటివద్ద జరుగుతుంది.

* * *

చిత్తూరుజిల్లా కాళహస్తి తాలూకా కమ్యూనిస్టుపార్టి సర్వసభ్య సమావేశం డిసెంబరు 6 వ తేదీ మధ్యాహ్నం 3 గంటకు కాళహస్తి రాధాకృష్ణ థియేటరులో జరుగుతుంది.

* * *

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య వార్షిక సమావేశం డిసెంబరు 13, 14 తేదీలలో విజయవాడలో జరుగుతుంది. సమావేశం 13 వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభ మవుతుంది.

* * *

ఖమ్మంజిల్లా పాలేరు నియ

[illegible]తో, ఊరేగింపులతో కమ్యూనిస్టుపార్టీ ప్రచారం

ఎన్నికలనిధికి పలుచోట్ల కష్టజీవులచే వరికోతల శ్రమదానం

వినుకొండ, డిసెంబరు 1

నవంబరు 27 వ తేదీన వినుకొండ నియోజకవర్గ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల, ఆహ్వానితులయిన పెద్దల సమావేశం అ జ తా సి క్చర్ హ్యాలెస్‌లో మధ్యాహ్నం 12 గంటలకు జరిగింది. సమావేశానికి శ్రీ నల్లూరి సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, గుంటూరు జిల్లా సమితి కార్యదర్శి శ్రీ యల్. వి. గంగాధరరావుగార్లు ఉపన్యసించారు. నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పి. శివయ్యగారు ఎన్నికలనిధికి విజ్ఞప్తి చేయగా దాదాపు 2800 అ వాగ్దానాలు వచ్చాయి. వాగ్దానంచేసిన దాతల పేర్లు: శ్రీయుతులు మూగాబత్తునిసంజీవులు 250, శాదెడ్ల ఆంజనేయులు 250, పంచాయతీ వర్కర్సు యూనియన్ 116, బంగారుపనివారల సంఘం 216, ఇనిమెళ్ళ గ్రామకమ్యూనిస్టు శాఖ 116, గురప్పనాయుడుపాలెం శాఖ 116, కంభంపాడుశాఖ 116, మాజీడ్లశాఖ 116, కంచుమర్తి నా స ర య్య 116, బాకెడ్డి వీరారెడ్డి 116, ఆళ్ల నాగిరెడ్డి 116, వరగాయపాలెం గ్రామశాఖ 116, రావుల పరశురామయ్య 116, కంద్రిక గ్రామశాఖ 250, పోసుల మహానంది 116, దాసిరు 50, పకిరకుంటి మూలాలి 10

సమావేశంలో 81 మంది తో తాలూకా ఎన్నికల కమిటీని ఎన్నుకున్నారు

సోంపేటలో ఎన్నికల సన్నాహాలు

పాత్రపురం, డిసెంబరు 1

శ్రీకాకుళంజిల్లా సోంపేట నియోజకవర్గ కమ్యూనిస్టు కమిటీ నవ బరు 25 వ యిక్కడ శ్రీ సీతయ్యనాయుడు గారి అ భ్య క్ష త న సమావేశమైంది. సభ్యులు, ఆహ్వానితులు మొత్తం 45 మంది హాజరైనారు. ఈ నియోజకవర్గానికి పార్టీ సమాలోచనతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ బడ్డ సలీదాసుగారు ప్రస్తుత పరిస్థితిని వివరించారు. నియోజకవర్గ కమిటీ కన్వీనరు శ్రీ పంచాది కృష్ణమూర్తి యింతవరకు తీసుకున్న కార్యక్రమాన్ని వివరించారు

30 మంది ప్రతినిధులు, వారి వారి ప్రాంతాల పరిస్థితిని వివరించి అవసరమైన సూచనలిచ్చారు. ఎన్నికలనిధిని గురించి విజ్ఞప్తిచేయగా, నలుగురు ప్రతినిధులు కొద్దిరోజుల్లో రు 500 అ యిస్తామని వాగ్దానం చేశారు

27 వ తేదీ ఉదయం పార్టీ నియోజకవర్గ కమిటీ అత్యవసర సమావేశం జరిగింది నిధిసమీకరణకు, తదితర ఎన్నికల సన్నాహాలకు నియోజకవర్గంలో పదకొండు ప్రాంతీయకమిటీలు వెంటనే ఏర్పాటుచేయాలని నిర్ణయించింది.

బొడ్డపాడులో కమిటీ ఏర్పాటు

శ్రీకాకుళంజిల్లా సోంపేట నియోజకవర్గంలోని బొడ్డపాడు ప్రాంతీయ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం నవంబరు 28 న బొడ్డపాడులో జరిగింది సమావేశంలో జిల్లా పార్టీ నాయకులు శ్రీ నాగులు తరుణాచారి, శ్రీ పంచాది కృష్ణమూర్తి, శ్రీ ధర్మపురి కృష్ణమూర్తి, శ్రీ సూర్యనారాయణలార్లు మాట్లాడారు అనంతరం 15 మందితో ఏర్పాటైన ఎన్నికల కమిటీకి కన్వీనరుగా శ్రీ రామండి గజపతిగారు ఎన్నికైనారు ఈ సమావేశానికి 10 గ్రామాల కార్యకర్తలుహాజరయ్యారు.

ఆలేరు బ్లాకు కమ్యూనిస్టు సమావేశం

ఆలేరు, డిసెంబరు 1

నల్లగొండజిల్లా ఆలేరుబ్లాకు కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం నవంబరు 26వ తేదీన ఆలేరులో జరిగింది. సమావేశానికి 70 మంది హాజరయ్యారు ఎన్నికలకు సంబంధించిన వివిధ సమస్యలను సమావేశం చర్చించింది

బ్లాకు కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ పి చెన్నారెడ్డిగారు అకాలరోగ్యంవల్లఆయన పత్రికా పున్నందున శ్రీ వి అప్పిరెడ్డిగారిని తాత్కాలిక కార్యదర్శిగా సమావేశం ఎన్నుకొన్నది ఎన్నికలకమిటీకి అభ్యర్థులుగా శ్రీ బి శివారెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీశ్రీ వీరారెడ్డి, కార్యదర్శిగా శ్రీ శ మల్లారెడ్డిగార్లు ఎన్నికయ్యారు మరో 11 మంది సభ్యులు ఎన్నికయ్యారు.

సమావేశంలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీఆశట్ల రామచంద్రారెడ్డి, నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థిని శ్రీమతి ఆనుట్లు కమలాదేవిగార్లు ప్రసంగించారు

పన్నుల వ్యతిరేకోద్యమ సందర్భంలో పార్టీసభ్యులు రైతులసమీకరణలో పాల్గొంటూ వచ్చారు.

నవంబరు 25 న పెదలంక శివారు భాస్కరరావుపేట, పాలంపేట, సత్యనారాయణపురం గ్రామాలవారు 108 మంది వరికోత కోసి రూ. 180 అ యిచ్చారు.

నవంబరు 29 న పెదలంక శివారు పుట్టపూడి గ్రామస్థులు 80 మంది వరికోతకోసి రు 60 అ యిచ్చారు.

నవంబరు 30 న పెదలంక శివారు మూలంక గ్రామంలో రైతు, కూలీలు 65 మంది వరికోత, కట్టెక ద్వారా వచ్చిన రూ 151 అ యిచ్చారు.

మండవల్లిబ్లాకు రామవరపుమోడిలో రైతులు కూలీలు 65 మంది డిసెంబరు 1 వ తేదీన వరికోతకోసి వచ్చినదంతా కమ్యూనిస్టుపార్టీకి యిచ్చారు.

డిసెంబరు 2 న మండవల్లి బ్లాకు చిగురుకోట శివారు నరసన్న పాలెం గ్రామంలో రైతు, కూలీలు 74 మంది వరికోతకోసి రూ 80 అ కమ్యూనిస్టు పార్టీకి విరాళంగా ఇచ్చారు.

దీనితో కైకలూరు తాలూకాలో మొత్తం వరికోతల ద్వారా వచ్చినది రు. 1,408 అ (వి. వి.)

నల్లగొండలో ఎన్నికల ప్రచారం

నల్లగొండ, డిసెంబరు 1

నల్లగొండజిల్లా కార్యకర్తపల్లిబ్లాక్ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్త సమావేశం ఇటీవల తిరుమలగిరి గ్రామంలో జరిగింది నల్లగొండ నియోజకవర్గ అభ్యర్థి శ్రీ పి. వి. నరసింగరావుగారుకూడా సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ నిధికి విరాళాలు కార్యకర్తలు, తోటలూరు గ్రామాలలో రు 800 అ వాగ్దానాలు వచ్చాయి. రు 200 అ వసూలైనాయి.

అ మే రే డీ రాత్రి కరమసుత్తి గ్రామంలో బహిరంగసభ జరిగింది సభకు రెండువేల జనం హాజరైనారు. కార్మికపార్టీ కార్యదర్శి శ్రీ రాఘవరెడ్డి, శ్రీ ధర్మభిక్షంగార్లు ఉపన్యసించారు రాఘవరెడ్డి దళితజాతిపై సాంస్కృతిక ప్రదర్శనలు జరిగినవి.

చందనల్లి సభ

నల్లగొండ నియోజకవర్గ కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన చందనపల్లి గ్రామంలో శ్రీ సత్తిరెడ్డిగారి అధ్యక్షతన నవంబరు 26 వ తేదీన బహిరంగసభ జరిగింది. నియోజకవర్గంలో పార్టీ ఎన్నికల ప్రచారం ఈ సభతో ప్రారంభమైంది. శ్రీ వేముల పల్లి వెంకటేశ్వరరావు(ఎం. పి) గారు సభను ప్రారంభించారు.

కమ్యూనిస్టుపార్టీ నిధికి శ్రమదానాలు

కంకిపాడు, డిసెంబరు 1

కృష్ణాజిల్లా కంకిపాడు గ్రామంలో 106 మంది ప్రజలు రెండు దఫాలు వరికోత కట్టెపేర ద్వారా రు 150 అ సంపాదించి కంకిపాడు నియోజకవర్గ కమ్యూనిస్టుపార్టీ నిధికి సమర్పించారు.

* * *

మూడివీడు తాలూకా భావులపాడు గ్రామంలో 80 మంది రైతుకూలీలు కి ఎకరాల వరికోతకోసి తద్వారా వచ్చినదు 40 అ కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల నిధికి యిచ్చారు.

* * *

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం పట్టణ కమ్యూనిస్టు కమిటీ ఆధ్యక్షుడు 90 మంది కి ఎకరాల వరికోతకోసి, తద్వారావచ్చిన రు 95 అ కమ్యూనిస్టు పార్టీ నిధికి ఇచ్చారు.

* * *

తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకా గుడిమెళ్ళంక శివారు క్రొత్త పేటగ్రామం వ్యవసాయకార్మికులు 45 మంది కి ఎకరాల వరికోత కోసి తద్వారా వచ్చిన రు 60 అ కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల నిధికి ఇచ్చారు.

* * *

రాజోలు తాలూకా మల్కిపురంలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల నిధికి 18 మంది వరికోత కోయగా వచ్చినడబ్బు, రాజోలు తాలూకా హెరిగ్రామంలో 25 మంది వరికోత కోయగా వచ్చిన డబ్బు, అంతర్వేదిపాలెం గ్రామంలో 25 మందివరి(పోడు) కోతకోసినడబ్బు కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల నిధికి అందజేశారు.

* * *

రామచంద్రపురం తాలూకా మూచకుంలో సోమేశ్వరం, మూచకర గ్రామాల ప్రజలు నవంబరు 26 న 40 మంది 30 ఎకరాల వరికోత కోసి వచ్చిన మొత్తం రు 47-50 అ కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల నిధికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొందరు గ్రామ పెద్దలు తదితరులు ఖర్చు అ పెట్టారు. కార్యక్రమానికి మాదవరం గ్రామకమ్యూనిస్టు శాఖ కార్యదర్శి శ్రీ తేలప అమ్మిరెడ్డి నాయకత్వం వహించారు.

* * *

పూర్యాపేట తాలూకా బండమీదిచందుపట్ల గ్రామ వ్యవసాయ కార్మికులు, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు 300 మంది మూడెకరాల వరిచేనుకోసి తద్వారా వచ్చిన మూలిని కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల నిధికి యిచ్చారు

* * *

మూడివీడు తాలూకా భావులపాడు గ్రామంలో 80 మంది రైతుకూలీలు కి ఎకరాల వరికోతకోసి తద్వారా వచ్చినదు 40 అ కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల నిధికి యిచ్చారు.

* * *

కృష్ణా గోదావరిజిల్లా నర్సాపురం పట్టణ కమ్యూనిస్టు కమిటీ ఆధ్యక్షుడు 90 మంది కి ఎకరాల వరికోతకోసి, తద్వారావచ్చిన రు 95 అ కమ్యూనిస్టు పార్టీ నిధికి ఇచ్చారు.

* * *

తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకా గుడిమెళ్ళంక శివారు క్రొత్త పేటగ్రూపు వ్యవసాయకార్మికులు 45 మంది కి ఎకరాల వరికోత కోసి తద్వారా వచ్చిన రు 60 అ కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల నిధికి ఇచ్చారు.

* * *

రాజోలు తాలూకా మల్కిపురంలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల నిధికి 18 మంది వరికోత కోయగా వచ్చినడబ్బు, రాజోలు తాలూకా హెరిగ్రామంలో 25 మంది వరికోత కోయగా వచ్చిన డబ్బు, అంతర్వేదిపాలెం గ్రామంలో 25 మందివరి(పోడు) కోతకోసినడబ్బు కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల నిధికి అందజేశారు.

* * *

రామచంద్రపురం తాలూకా మూచకుంలో సోమేశ్వరం, మూచకర గ్రామాల ప్రజలు నవంబరు 26 న 40 మంది 30 ఎకరాల వరికోత కోసి వచ్చిన మొత్తం రు 47-50 అ కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల నిధికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొందరు గ్రామ పెద్దలు తదితరులు ఖర్చు అ పెట్టారు. కార్యక్రమానికి మాదవరం గ్రామకమ్యూనిస్టు శాఖ కార్యదర్శి శ్రీ తేలప అమ్మిరెడ్డి నాయకత్వం వహించారు.

* * *

పూర్యాపేట తాలూకా బండమీదిచందుపట్ల గ్రామ వ్యవసాయ కార్మికులు, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు 300 మంది మూడెకరాల వరిచేనుకోసి తద్వారా వచ్చిన మూలిని కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల నిధికి యిచ్చారు

కైకలూరు తాలూకాలో

కైకలూరు, డిసెంబరు 2

కైకలూరు తాలూకాలో గతంలో కోసినరు.421-0-0ల వరికోతలుగాక ఈదినమువగ్రామాలలో క్రొత్తగా కోతల ద్వారా విరాళాలిచ్చారు. నవంబరు 22 న కలిదిండి శివారు లోడిపర్లంక గ్రామంలో రైతు, శ్రీ ప్రకాశం 15 మంది కోత కోసి రు. 20 అ ఇచ్చారు

నవంబరు 25 న గురజాయపాలెం, అమరావతి గ్రామాలలో రైతు, కూలీలు 78 మంది వరికోతకోసి రూ. 116 అ యిచ్చారు.

నవంబరు 26 న పెదలంక శివారు కొత్తపేట, పాలంపేట, సత్యనారాయణపురం గ్రామాలవారు 108 మంది వరికోత కోసి రూ. 180 అ యిచ్చారు.

నవంబరు 29 న పెదలంక శివారు పుట్టపూడి గ్రామస్థులు 80 మంది వరికోతకోసి రు 60 అ యిచ్చారు.

నవంబరు 30 న పెదలంక శివారు మూలంక గ్రామంలో రైతు, కూలీలు 65 మంది వరికోత, కట్టెక ద్వారా వచ్చిన రూ 151 అ యిచ్చారు.

మండవల్లిబ్లాకు రామవరపుమోడిలో రైతులు కూలీలు 65 మంది డిసెంబరు 1 వ తేదీన వరికోతకోసి వచ్చినదంతా కమ్యూనిస్టుపార్టీకి యిచ్చారు.

డిసెంబరు 2 న మండవల్లి బ్లాకు చిగురుకోట శివారు నరసన్న పాలెం గ్రామంలో రైతు, కూలీలు 74 మంది వరికోతకోసి రూ 80 అ కమ్యూనిస్టు పార్టీకి విరాళంగా ఇచ్చారు.

దీనితో కైకలూరు తాలూకాలో మొత్తం వరికోతల ద్వారా వచ్చినది రు. 1,408 అ (వి. వి.)

కాంగ్రెస్‌కు రాజీనామాలు

కరంగల్లు, డిసెంబరు 2

వరంగల్లు జిల్లా రాయపర్తి మండల కాంగ్రెస్ కమిటీసభ్యుడు శ్రీ బి సంజీవరెడ్డి (మైలవరం) కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కొందరు దొరలు,భూస్వాములచేతి కీలుబొమ్మగా మారిపోయి పాలనకి ప్రజల నిర్వహణకి దూరమైపోవడం తన రాజీనామాకు కారణంగా పేర్కొన్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు ఇప్పటికి 15 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూవచ్చారు.

పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను ఓడించి, కమ్యూనిస్టుఅభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

చింతపల్లి గ్రామస్థుని రాజీనామా

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకా చింతపల్లి గ్రామస్థుడు శ్రీ జి. యస్ సత్యనారాయణగారు కాంగ్రెసు పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు

కాంగ్రెసు పార్టీ భూస్వాములకు, గ్రామ పెత్తందార్లకు సహాయం చేయడం తప్పితే, పేదవాళ్ళకు ఏమీ సహాయపడే స్థితి లేదని తన రాజీనామా పత్రంలో పేర్కొన్నారు.

తాను కమ్యూనిస్టు పార్టీలో చేరి ప్రజలకు సేవచేయ నిర్ణయించుకొన్నట్లు తెలిపారు.

శ్రీ సత్యనారాయణగారు సభ్యుడు కాంగ్రెసుపార్టీ కార్యకలాపాలలో పాల్గొంటూ వచ్చారు.

(వి. వి.)

సోంపేట తాలూకాలో కమ్యూనిస్టు శాఖల ఏర్పాటు

హరిపురం, నవంబరు 30

శ్రీకాకుళంజిల్లా సోంపేట తాలూకాలో ఈ క్రింది గ్రామాలలో కమ్యూనిస్టుపార్టీ ప్రాథమిక శాఖల ఏర్పాటు చేయబడినవి

మాకన్నపల్లి 9 మందితో ఏర్పాటై శ్రీ తెప్పల కృష్ణమూర్తిగారిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

మఖరజోల. 11 మంది. కార్యదర్శి శ్రీ సోమశాథం, సహాయ కార్యదర్శి శ్రీ గుంట టాంశాదొర.

గురుదాసుపురం: పిదుగురుసభ్యులు కార్యదర్శి శ్రీ సాగ్ర శాంకేశ్వరరావు.

మందసా. 13 మంది. కార్యదర్శి శ్రీ బట్టా కూనమ్మశాథం.

హరిపురం 9 మంది. కార్యదర్శిగా ఎన్. రామ, సహాయ కార్యదర్శి శ్రీ టి సున్నయ్య

గుడారిరాజమణిపురం, ఏడు గురు సభ్యులు.

ఎర్రమక్కాం 17 మంది. కార్యదర్శి శ్రీ బి అప్పలస్వామి.

కాసనాం పిదుగురు. కార్యదర్శి శ్రీ గుంట పున్నయ్య.

నీలాపట్ట పిదుగురు. కార్యదర్శి శ్రీ డి బాలయ్య.

భేతాళపురం నలుగురు సభ్యులు.

పై శాఖల ఏర్పాటులో జిల్లాసమితి సెక్రటేరియట్ సభ్యులు శ్రీ నాగులు తరుణాచారి, జిల్లాకమిటీ సభ్యులు శ్రీ పంచాది కృష్ణమూర్తి, బ్లాకుకమిటీ సభ్యుడు శ్రీ మజ్జి సూర్యనారాయణ పాల్గొన్నారు.

'విశాలాంధ్ర' లక్షనిధి

విజయవాడ, నవంబరు 30

గుంటూరుజిల్లా వెంకటాపురం వ్యవసాయ కార్మికులు విశాలాంధ్ర భవన నిర్మాణనిధికి నాలు పదు రూపాయలు విరాళంగా పంపారు

గాజుల రేగ

విజయనగరం తాలూకా గాజులరేగ గ్రామాభ్యుదయ సమితి వారు 'విశాలాంధ్ర' భవన నిధికి రు 5 అ విరాళమిచ్చారు

ధార్వాడ వాస్తవ్యుని కౌన్సర్

విజయవాడ, నవంబరు 30

రానున్న ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ధార్వార్ నుండి శ్రీ జి బి రామస్ గౌడ రాష్ట్రకమిటీ కార్యాలయానికి ఆరు రూపాయల విరాళం పంపారు.

విజయవాడ కస్తూరిబాపేటలో అమరజీవి బెల్లం శోభనాద్రి స్మారకసభ సందర్భంలో నవంబరు 26 న పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి వెంకటేశ్వరరావుగారు జండా ప్రతిష్ఠాపనచేసి ఉపన్యసిస్తున్న దృశ్యం

హరిజనులు సాగు చేసిన పంట ధ్వంసం

మాజీవీడు ఆర్. డి. ఓ. తిరువూరు తహశీల్దార్ల చర్య

విస్సన్నపేట, డిసెంబరు 2

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా కలకర్రగ్రామం శివారు మూలకలపాటి వారిగూడెం కాస్తుత్యుల ప్రొద్దుటూరు సామ్యేలు వగైరా 80 హరిజన కుటుంబాలు కాలువగట్లలో పెట్టిన వరిపైరును కొందరు ధనికులు, భూస్వాముల ప్రోత్సాహంపై రెవిన్యూ, పోలీసు అధికారులు ఈ నెల 25 వ తేదీన పశువులతో త్రొక్కించి, నాశనం చేశారు

సాగుదార్లకుగాని, వారి కలీలకుగాని, ఏమీ తెలియజేయకుండా, ఎలాంటి విచారణ జరపకుండా సాగుభూమి "పోరంబోకు డొంక" అని ప్రత్యర్థులు పంపిన మహజరునే ఆధారం చేసుకొని, నే పో మా పో కోతకు సిద్ధంగా ఉన్న వరిపైరులో ప్రత్యర్థులు పశువులతోతొక్కించారు.

మాజీవీడు ఆర్ డి ఓ, తిరువూరు తహశీల్దారు సాగుదార్ల ప్రత్యర్థుల కోరికకు అనుగుణంగా ఉత్తర్వులు జారీచేశారు. పోలీసులను, స్థానికాధికార్లను ఆక్రమణ ప్రతికారంపట్టకు పంపి, 25 బస్తాల ధాన్యం పండే వరి పైరును పశువులచేత త్రొక్కించి వేశారు

కంభంమెట్టు సత్యనారాయణగారి మృతికి ప్రచురణకర్తలసంతాపం

విజయవాడ, డిసెంబర్ 4

ప్రముఖ ప్రచురణకర్త, కె రైటీ ఏజెన్సీస్ (విజయవాడ) ప్రొప్రయిటరు, అయిన కంభంమెట్టు సత్యనారాయణగారి మరణానికి చింతిస్తూ, విజయవాడ ప్రచురణ కర్తలు నిన్న సమావేశమై సంతాపం వెల్లడించారు

ఈ సమావేశానికి శ్రీ వి. సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షత వహించారు తీర్మానపాఠం ఇది.

"విజయవాడ ప్రచురణకర్తల సంఘం అధ్యక్షులు, నిస్వార్థి, కె రైటీ ఏజెన్సీస్ ప్రొప్రయిటరు కంభంమెట్టు సత్యనారాయణగారి మరణానికి చింతిస్తూ, వారి కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాము సత్యనారాయణగారు ప్రచురించిన, వారిదగ్గర నిల్వవున్న పుస్తకాలను ప్రచురణ కర్తలు, విక్రేతలు వారివారి విక్రయించి తద్వారా వారి కుటుంబానికి సహాయపడవలసిందిగా కోరుకున్నాము"

సోషలిస్టుపార్టీ నాయకులు డా. రామమనోహర్ లోహియాగారు డిసెంబరు 6 ఉదయం 10 గంటలకు చీరాల వస్తారు.

'బిర్లా రోజూ రు 1 లక్ష సంపాదించినంతకాలం'....

ప్రణాళికలు జయప్రదంకావని లోహియా

ఏలూరు, డిసెంబరు 2

"ఆదాయాల్లో అసమానతలు సత్యత్యాసం పున్నంతకాలం, బిర్లా రోజుకు ఒక లక్ష రూపాయలు సంపాదించినంతకాలం ప్రణాళికలు జయప్రదం కావని సోషలిస్టు నాయకులు డా॥ రామమనోహర్ లోహియా ఏలూరులో ఒక ఎన్నికల సభలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

సోషలిస్టుపార్టీ నాయకులు డా॥ రామమనోహర్‌లోహియా రాత్రి సందర్భంలో స్థానిక సోషలిస్టు పార్టీవారు పెన్న గాంధీ విద్యాలయంలో బహిరంగసభను ఏర్పాటు చేశారు. తొలుత ఆంధ్ర సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ కె రామలింగయ్యగారు పార్టీఎన్నికల కార్యక్రమాన్ని వివరించారు.

"భారత ప్రజలు చాల పేదరికాన్ని అనుభవిస్తున్నారనీ, కాంగ్రెసు పాలనలో వారు సుఖపడింది లేకపోయినప్పటికీ భారతీయుల ఆదాయం ప్రతి ఏటా పెరగుతూందని, నెహ్రూ మహలనాబిస్ అంకెల గారడీతో వారికి సౌభాగ్యాన్ని చూపుతున్నా"రని డా॥ అన్నారు.

డాక్టరు లోహియా ఇంకా ఇలా అన్నారు'

"ఇప్పుడు కాకపోయినా మరోకపది సంవత్సరాలయినా ఈదేశంలో కాంగ్రెసును ఓడించగలిగింది ఒక్క సోషలిస్టు పార్టీయే కమ్యూనిస్టుపార్టీ అకలంచించే ఆర్థిక విధానం మొదలైనప్పటికీ దానిలో జాతీయత, ప్రజాస్వామ్యం లేనందున ప్రజల బలపర్చదు. ఆ సంఘం సంకుచిత మైన తత్వంగలది స్వతంత్రపార్టీ కొంత ప్రజాస్వామ్యం గాళ్లు పాల్గొన్నారు.

పున్నా అదొక మతవాద,అభివృద్ధి నిరోధకపార్టీ అవడంవల్ల దానిని ప్రజలు బలపర్చరు.

"అమెరికా పౌనికి, భారతీయ పౌనికి ప్రతి సంవత్సరం తలకు 18 శాతం ఆదాయంలో అభివృద్ధిపుట్టుంది, గనుక మనం కెనుకబడేలేదని నెహ్రూజీ లెక్కలు చెప్తుతారు. కాని తాను పరిశోధనాని గురపుకున్నాని అయన తెలుసుకోవడంలేదు అమెరికా పౌనికి ఆదాయం ఏటా 12 శాతం అయితే, భారతీయుని ఆదాయం రు 400 అ గనుక అమెరికా దేశీయుని కొన్నాళ్ళకి వృద్ధి రు. 240 అ అయితే, భారతీయునికి రు 8 మాత్రమేనని తెలుసుకుంటే నెహ్రూజీ చెప్పేది ఎంత అసద్దమో తెలుస్తుంది" అని శ్రీ లోహియా అన్నారు

సోషలిస్టు పార్టీ కార్యక్రమంలో విప్లవ తత్వము, ప్రజాస్వామ్యము, ప్రజోపయోగమైన ఆర్థిక, విదేశీ నీతి కలిగి వుండడంవల్ల ప్రజలు వారిని బలపర్చి నెగ్గించగలరు

తర్వాత ప్రభుత్వపు పారిశ్రామిక విధానాన్ని విమర్శిస్తూ జీవితావసరాలకంటే విలాస వస్తువుల పుట్టుతికి ప్రాముఖ్యత యిస్తూండటాన్ని ఖండించారు పేదదేశానికి అటువంటివిధానం పనికిరాదన్నారు.

ప్రణాళికలను, ప్రభుత్వ వ్యాపార దృష్టిని పరిశీలిస్తూ ప్రజల ధనంతో ప్రభుత్వం కార్ఖానాలు ప్రారంభించి అందులో తయారైన ప్రజావసర వస్తువులపై అధికలాభంతీసి గుంజుతుంటూందని, మందుల విషయంకూడా యింతే నని అన్నారు విలాస వస్తువులపై పరపెంచితే తప్ప ఆశ్చర్యపడేదని,ఉత్పత్తి ఖర్చుమీద 1½ రెట్లు మాత్రమే ఎక్కువగా వుండాలని అన్నారు పారిశ్రామిక వస్తువుల ధరలు గ్రామాల్లో తయారయ్యే వ్యవసాయిక వస్తువుల ధరలకు సమపళ్లుగా వుండాలని సూచించారు

భారత ప్రభుత్వపు వైశేషిక విధానాన్ని విమర్శించారు సోషలిస్టు పార్టీని ఎన్నికలలో నెగ్గించమని విజ్ఞప్తి చేశారు. (వి. వి.)

కారంచేడు

బాపట్ల తాలూకా కారంచేడు గ్రామములోని ప్రాథమికోపాధ్యాయులు నవంబరు 20 న శిహాన్, చినబుడ్డయ్యగారి అధ్యక్షతన "ఉపాధ్యాయుల హక్కుల దినం" జరిపారు ఉపాధ్యాయ సమస్యలపై తీర్మానాలు చేశారు.

అనేక చోట్ల భూస్వాముల దౌర్జన్యం

మునగాల, నవంబరు 30

మునగాల పరగణాకు చెందిన జగన్నాథపురంలో భూస్వాము కొల్లు కోటయ్య కొడుకు ఆదినారాయణ, చీమ సుర్యమ్మ అనే ముసలమ్మ (70 ఏళ్ళు) సుత్రతో కొడితే ఎముకలమీద రక్తం చిమ్మకొని కడుపులతో వొళ్ళంతా వాత్తుగా చారికలతో నిండిపోయింది. ఆమె మునగాల పోలీస్ స్టేషనుకు చేర్చబడింది ఆమెను ఆస్పత్రిలో చేర్చారు.

సుర్యమ్మ పోలీసుస్టేషనుకు చేర్చబడిన సమయానికి నడిగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొల్లు నారాయణగారుకూడా అక్కడవున్నారు.

సుర్యమ్మకు ఇద్దరు కొడుకులున్నారు పెద్దకొడుకుపేరు సుర్యయ్య, చిన్నకొడుకు పేరు కోటయ్య, ఇద్దరు కొడుకులు వేరుగా వుంటున్నారు. ఈ మె తన చిన్నకొడుకు దగ్గర వుంటుంది.

సుర్యమ్మ కొడుకులిద్దరు భూస్వాము కొల్లు ఆదినారాయణ దగ్గర జీతం వుంటున్నారు. జూలై నెలలో పెద్ద కొడుకు సుర్యయ్య కనబడేలా దంతె తోలుకుండగా పెట్టు పోతున్నకారణంచూపి భూస్వాము విపరీతంగా కొట్టాడు అతడు పెట్టే బాధలకు తట్టుకోలేక సుర్యయ్య తన భార్యను కొడుకును వదలి పరప్రాంతాలకు పారిపోయాడు

జీతగాడు పారిపోయినందుకు శిక్షగా జీతగాని భార్య వెంకమ్మ, కొడుకు రాములు ఇరువురితో రోజులు బాగా నిర్బంధపరచి జీతం చేయించుకుంటున్నాడు. భర్త జాడ తెలియక అలాగే ఇరువురూ చాకిరి చేస్తూనే వున్నారు

15 రోజుల క్రితం సుర్యమ్మ చిన్నకొడుకు కోటయ్యను కూడా యేదో కారణముచెప్పి విపరీతంగా కొడితే, అతను కూడా ముసలి తల్లిని వదిలిపెట్టి అప్పులాగానే వెళ్లిపోయాడు

ఇంతలో సుర్యయ్య ఎక్కడో వున్నట్లు భార్య వెంకమ్మకు తెలిసింది. ఆమె తన భర్తను పెదుక్కొంటూ, కొడుక్కికూడా చెప్పకుండా నవంబరు 19 వ తేదీ తెల్లజాము సమయానికి పోయింది

కొడుకు వెంకమ్మతోనూ, ఆమె ఇల్లుతోనూ ఏ లాంటి సంబంధాలేక పోయినా "నీ కొడుకుపోతుంటే నాకు జాడ చెప్పవా?" అటూ మరుసాడు ఉదయం భూస్వాము ఆదినారాయణ సుర్యమ్మమీదపడి చెప్పతో పొత్తిమీద విపరీతంగా బాదాడట అంతటితో ఆగక కర్రతీసుకొని తన యిష్టం వచ్చినట్లు బాదాడు.

చీమ సుర్యమ్మపై సంఘటన చెప్పకూడ ఈ విషయాలన్నీ మీతో చెప్పినట్లు వారికి తెలిస్తే నన్ను రక్షించే వారెవరున్నారు నాయనా! అని ప్రశ్నించింది అక్కడచేరిన ప్రజలు, నాయకులు, పోలీసు కానిస్టేబిల్సు తలలు వంచుకున్నారు.

ఈ సందర్భంలో కమ్యూనిస్టు శాఖ సభ్యులు శ్రీ దొడ్డా వరనయ్యగారు ఒక ప్రకటనచేస్తూ, చీమ సుర్యమ్మకు అన్నివిధాలా రక్షణయిచ్చి దౌర్జన్యకాండ సాగించిన కొల్లు ఆదినారాయణ మీద గట్టిచర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు

దగ్గి హరిజనులపై భూస్వాముల జులుం

పార్వతీపురం, నవంబరు 29

తాము ప్రభుత్వంచే పట్టాలుపొందిన భూమిని తమకుండి లాగుకొనటానికి సుజానపురం భూస్వాముల కేసులు బనాయించి, పేదలైన తమను ముప్పతిప్పలు పెడుతున్నారని తెలియజేస్తూ శ్రీకాకుళంజిల్లా దుగ్గిగ్రామ హరిజనులు ఈనెల 25న పార్వతీపురం సబ్ కలెక్టరుకు ఒక అర్జీని యిచ్చుకున్నారు

పార్వతీపురంతాలూకా దుగ్గిగ్రామంలోని 86 కుటుంబాల హరిజనులకు ప్రభుత్వంవారు 28-1-61 న కుమూరు 30 యకరాల బంజరుభూమికి పట్టాలు ఇచ్చియున్నారు అప్పటినుండి హరిజనులు కష్టపడి భూమిని బాగుచేసి గోనుసార పండించారు అది బాగా పండినకారణంచేత దుగ్గి గ్రామానికి దగ్గరగాయున్న సుజానపురం భూస్వాములు, గ్రామకరణం వెలగాలా నాగభూషణంగారి ప్రోత్సాహంవల్ల, పంట వారికి దక్కనీయకుండా చేసే దురుద్దేశంతో పోలీసు అధికార్లకు తప్పుడు రిపోర్టులు యిచ్చారు.

గ్రామకరణం కూడా 'నాకు మామూళ్ళు యివ్వకపోతే యీ తగవులు తప్పవు' అని బెదిరిస్తున్నాడు. భూస్వాములు హరిజనులను కొడతాం, తరి

వికా విరోచన వాక్టెబ్. కడుపులో మెలిపెట్టడు తియ్యగావుండును అన్నికొట్లలో దొరకును
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2

సహోదరజ్ఞ విజయవాడ
డి॥ ముసబీ కోర్టులో
AI SC 149/61
వాది॥ టి. కామగోపాలం
Receiver in O S 247/53
D M C Vijayawada
ప్రతివాదులు 1 కట్టుపల్లి సోమయ్య, 2 కట్టుపల్లి వెంకటనుబ్బారావు
వాది ప్రతివాదులుమీద అడ్డె బకాయి నిమిత్తం, రు. 400/-అక్క దావా వేయగా ప్రతివాదులకు దావా సమనులు నిమిత్తం ది 10-12-61 కి బాయిస్తూ వేశారు గాన కోర్టు కు హాజరయి అక్షేపణలు తెల్పుకోవలెను లేనియెడల పరీక్షయందు తీర్మానించబడును.
V సత్యనారాయణ,
వాది తి॥ వకీలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాచార, పౌరసంబంధములశాఖ

కరంగల్, విశాఖపట్నం, తిరుపతి లలో పని చేయుటానికై మూడు మోనిస్ గెడ ఉద్యోగాలకొరకు దిగువ పేర్కొన్న అర్హతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుతున్నాయి దరఖాస్తులను యీ క్రింద సంతకం చేసి వారు 1961 డిసెంబరు 15 వ తేదీ సాయంత్రం 5 గంటలవరకు స్వీకరిస్తారు.

1, అర్హతలు :
విద్య (1) మెట్రిక్యులేషన్, హైస్కూల్ ఎస్ సి, ఎస్ ఎస్ ఎల్ సి పరీక్షలలోగాని, లేదా దానికి సమానమైన మరేదైనా పరీక్షలో గాని ఉత్తీర్ణులై వుండాలి (2) భారత ప్రభుత్వం లేదా ఇతర టూరిస్ట్ కార్యాలయంలో జారీ చేయబడిన టూరిస్ట్ గైడ్ శిక్షణ సర్టిఫికెటును పొందివుండవలెను లేదా ఏదైనా ట్రావెల్ ఏజెన్సీలో గైడ్లుగా అనుభవం గడించి వుండవలెను.

2. వయస్సు :
1961 జూలై 1 వ తేదీనాటికి 25 సంవత్సరాలలోపు వుండాలి.

3 జీతపు స్కేలు :
రూ 80-4-100-5-150, మామూలు భత్యాలు అదనం.

4 ఉద్యోగాలు ప్రస్తుతానికి రెండేళ్ళకాలానికి అయినా కొనసాగవచ్చు.

5. (1) ఆంధ్రప్రాంతానికి చెందిన మెట్రికులేషన్ తరగతుల అభ్యర్థులకూ (2) ఇతర ప్రాంతానికి చెందినవన్ను జాతులు, నిమ్న తెగల అభ్యర్థులకూ (3) తెలంగాణా ప్రాంతానికి చెందిన మెట్రికులేషన్ తరగతుల అభ్యర్థులకు ఒక్కొక్కటి చొప్పున యీ మూడు ఖాళీలు ప్రత్యేకించబడినవి కాబట్టి ఇతర కులాలవారు కూడా దరఖాస్తులు చేయవచ్చు

6. దరఖాస్తులను పాదాక్షరాలతో పైన్నాస్తూ దిగువ వివరాలను పేర్కొనవలెను

1. అభ్యర్థి పూర్తి పేరు (విడి అక్షరాలలో).
2 ప్రస్తుత చిరునామా.
3. శాశ్వత చిరునామా
4 కులము, జన్మించిన తేది.
5. కులం, మతం.
6 ఆంధ్ర, తెలంగాణాలలో ఏ ప్రాంతానికి చెందినవారు.
7 అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలు.
8. లోగడ నిర్వహించిన, ప్రస్తుతం నిర్వర్తిస్తున్న ఉద్యోగాలకు సంబంధించిన పూర్తి వివరాలను అంటే యజమాని పేరు, ఉద్యోగంచేసిన కాలం, ప్రతిభోటా పొందినవేతనం, ఉద్యోగ హోదా, పని స్వభావమునకు సంబంధించిన వివరాలను తెలుపవలెను.
9. కులము, విద్యాయోగ్యతలు, అనుభవం, మొదలైన వివరములను ధృవపరచు పత్రాలను హైదరాబాదులోని సమాచార, పౌర సంబంధములు శాఖ డైరెక్టరుకు పంపవలెను. ప్రస్తుతం ఉద్యోగాల్లో వున్న అభ్యర్థులు దరఖాస్తులను తమ కార్యాలయాధిపతుల ద్వారా పంపవలెను
10 అభ్యర్థులు ఇంటర్వ్యూకు పిలువబడినట్లయితే ప్రయాణపు ఖర్చు పైనే భరించవలసివుంటుంది ఎన్నిక చేయబడిన అభ్యర్థులు వరంగల్, విశాఖపట్నం, తిరుపతి (చిత్తూరు) జిల్లాలలో ఎక్కడనైనా తమ ఖర్చుతోనే ఉద్యోగంలో ప్రవేశించవలసి వుంటుంది.
గమనిక. నిమ్నజాతులు, నిమ్న తెగలు, మెట్రికులేషన్ తరగతుల అభ్యర్థుల విషయంలోను, తెలంగాణా ప్రాంతానికి చెందిన ముస్లిం అభ్యర్థుల విషయంలోను గరిష్ట వయోపరిమితి మరో అందు సంవత్సరములకు వరకు సడలింపబడుతుంది.

నరేంద్ర లూథర్, ఐ ఎ ఎస్
డైరెక్టరు,
సమాచార, పౌరసంబంధములశాఖ.

'జనరల్ ఎడ్యుకేషన్ పరీక్ష రద్దుచేయాలి'

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఐక్య విద్యార్థి సంఘం విజ్ఞప్తి, కోర్కెల సాధనకై విద్యార్థులు ఆందోళన చేయాలని పిలుపు

విజయవాడ, డిసెంబరు 4

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఐక్య విద్యార్థి సంఘం వారు విశ్వవిద్యాలయ అధికారులు కొక విజ్ఞప్తిచేస్తూ, మూడు సంవత్సరాల డిగ్రీకోర్సులో జనరల్ ఎడ్యుకేషన్ పరీక్ష రద్దుచేయాలని, రోజుకు ఒకే పరీక్ష ఉండాలని, గ్రూపు సబ్జక్టులలో విడివిడిగా ఉత్తీర్ణులయ్యే అవకాశం కల్పించాలని తెలియజేశారు ఈ కోర్కెల సాధనకై విద్యార్థులందరూ ఆందోళన చేయాలని కూడా అన్నారు

వారు తమ ప్రకటనలో ఇలా తెలియజేస్తున్నారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అవతరించి ఇప్పటికి దాదాపు ఎనిమిది సంవత్సరాలయింది చెప్పుకోదగిన అభివృద్ధిని సాధించిందనే విషయం ప్రతి ఆంధ్రునికి ప్రత్యేకించి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి గర్వకారణం. ఇంతే ఎన్నో విజయాలను సాధించి భారత దేశంలో ఒక ప్రముఖ స్థానాన్ని సంపాదించుకోవాలని, ఆదర్శప్రాయమైన విశ్వ విద్యాలయంగా రూపొందాలని ప్రతి ఆంధ్రుడు కాంక్షిస్తాడు

కాని విశ్వవిద్యాలయ అధికారుల వైఖరి ఇట్టి పరివర్తనకు తోడ్పడేదిగా లేదు కొన్ని సందర్భాలలో అభివృద్ధి నిరోధకంగాను, విద్యార్థులకు హానికరంగాను ఉంటున్నది. ఇది విశ్వ విద్యాలయ శ్రేయోభిలాషులకు ఆందోళన కలిగిస్తుంది. నూతనశాస్త్రాన్ని ప్రవేశపెట్టాలనే ప్రయత్నంలో నూతన సమస్యలను సృష్టిస్తున్నారు. వాటిని సకాలంలో సక్రమంగా పరిష్కరించకపోతే విద్యార్థులు ఎంతో నష్టపడతారు విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ సన్నగిలుతుంది. ప్రస్తుతం విద్యార్థిలోకాన్ని కలవర పరుస్తున్న ఈ క్రింది సమస్యలను సానుభూతితో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాము.

రోజుకు ఒకే పరీక్ష

(1) గతంలో మూడుగంటల పరీక్షలు రోజుకు ఒక్కటే ఉండేది. కాని ఈ సంవత్సరమునుండి మూడుగంటల పరీక్షలు రోజుకు రెండు ప్రవేశపెట్టారు శేతవస్తులైన విద్యార్థులు ఒకే రోజున ఆరుగంటలు ప్రశ్నలకు జవాబులు వ్రాస్తూ ఉండటం మానసికంగా, శారీరకంగా ఎంత దుర్భరమైనదో పెద్దలు ఆలోచించాలని కోరుతున్నాము సంవత్సరమంతా కష్టపడి చదివి విరామ సమయం లేకపోవుట మూలాన సంతృప్తికరంగా జవాబులు వ్రాయలేకపోవడం విద్యార్థిని ఎంత నిరుత్సాహపరుస్తుందో ఒకసారి అర్థం చేసుకోవలెనని కోరుతున్నాము ఈ పద్ధతి ఎంతో హానికరమని ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు కాబట్టి దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము.

2 గ్రూప్ సబ్జక్టులలో విడివిడిగా ఉత్తీర్ణులు కావడానికి అవకాశము లేకుండా చేయుట ఇంకో సమస్య. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి మాతృసంస్థలాంటి ఆంధ్ర విశ్వవిద్యాలయములో గ్రూప్ సబ్జక్టులు విడివిడిగా ఉత్తీర్ణులు కావడానికి అవకాశం ఉంది. ఈ విశ్వవిద్యాలయంలో మాత్రం గ్రూపులో వున్న అన్ని సబ్జక్టులు ఒకేసారి ఉత్తీర్ణులు కావాలని విధించడం ఏ ప్రత్యేక కారణాలవల్ల జేశారో తెలియదు సామాన్య విద్యార్థి గ్రూపులోని ఒక భాగం తప్పిన, ఆ భాగంలో కష్టపడి చదివి ఇంకో భాగంలో తప్పడం సామాన్య విషయం. ఇట్టి విద్యార్థి తనజన్మలో పూర్తిగా ఉత్తీర్ణుడు కావటము అసాధ్యమై పోతున్నది. ఇది విద్యార్థులకెంతో హానికరమని ప్రత్యేకించి చెప్పవలసిన అవసరంలేదు. కాబట్టి గ్రూపుసబ్జక్టులలో విడివిడిగా ఉత్తీర్ణులు కావడానికి అవకాశం ఇవ్వాలి.

పి. యు. సి. పాఠ్యాంశాలు

3. పి. యు. సి. కి ఇప్పటికే సిలబస్ ఎంతో భారంగావున్నదనే అభిప్రాయం విద్యార్థులలో, ఉపాధ్యాయులలోను ఉన్నది. ఉన్న సిలబస్ చాలదనే అభిప్రాయములోనో, మరే ఉద్దేశ్యములోనో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయమువారు ఎక్కువలేని క్రొత్త పాఠ్యాంశము 'హ్యుమన్ అఫేర్స్ మెంటు'ను పి యు. సి కి ప్రవేశపెట్టారు గ్రూపులో ఉత్తీర్ణులు కావాలన్న దీనిలో తప్పకుండా ఉత్తీర్ణులు కావాలి. ఇది విద్యార్థులకు ఎంతో హానికరమైనదని చెప్పాలంటే ఒక ఉదాహరణ సరిపోవచ్చు ఒక పి యు సి విద్యార్థికి లెక్కలు, బిజినెస్ స్టాట్సులలో 'A' గ్రేడు మార్కులో 'B' గ్రేడు మార్కులోవచ్చి (హ్యుమన్ అఫేర్స్ మెంటో)లో కనీసపుమార్కులు రానందున తప్పిపోయాడు ఇది ఎంత దారుణమో ఈ ఉదాహరణ స్పష్టం చేస్తుంది ఎక్కువలేని ఈ విషయాన్ని పాఠ్యాంశాన్ని ప్రవేశపెట్టి విద్యార్థులను ఇబ్బందులపాలు చేయడము శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అధికారుల ప్రత్యేకత కొక నిదర్శనము

4. విజ్ఞాన శాస్త్రంలో మందంగా వేసిన అమెరికాలాంటి దేశాలలో జనరల్ ఎడ్యుకేషన్ ఒక పాఠ్యభాగంగా ఉంది. దానిని సమవిద్యావిద్యాలయంవారు పుణికి పుచ్చుకోవడం సమంజసంకాదు నిష్పక్షపాతదృష్టితో పరిశీలించిన ఇది విద్యార్థులకు గుదిబండగా తయారవడం మినహా అదనంగా సాధించేదేమీ లేదనేది విజ్ఞుల అభిప్రాయం ఏదిఏమైనా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు దీనిని అమలుజరిపే పద్ధతి మాత్రం పెద్దలకన్న బలపర్చలేదు. విశ్వవిద్యాలయ ఆవరణలో నున్న విద్యార్థులకిది పరీక్ష పాఠ్యాంశంకాదు. ఏవోకొన్ని ఉపన్యాసాలతో తంతుగా అంతమవుతుంది. మిగతా కళాశాలల్లోమాత్రము ఇది పరీక్షా పాఠ్యాంశము ఇంగ్లీషు, తెలుగులు వలెనే కలిగివుంటుంది. ఇట్టి అక్రమపద్ధతిని తొలగించి వెంటనే ఈ పాఠ్యాంశంలో అందరికీ పరీక్ష లేకుండా చేయడం కనీసకర్తవ్యం.

గ్రేడుల పద్ధతి

5. గ్రేడుల పద్ధతి: గ్రేడులపద్ధతి శాస్త్రీయదృష్టితో పరిశీలించిన న్యాయసమ్మతమైనదని చెప్పవచ్చు. కాని, వాస్తవికదృష్టితో పరిశీలించిన ఇది విద్యార్థులను అగాధ యిబ్బందులకు గురిచేస్తుంది. దానికితోడు మిగతా విశ్వవిద్యాలయాలవారు 'ఆదరించకపోవడం ఈ ఇబ్బందిని మరీ తీవ్రం చేస్తుంది. పెట్నికల్ కోర్సులకు ప్రవేశార్హతగా కొన్ని కనీసపుమార్కులు నిర్దేశించారు. గ్రేడులపద్ధతిమూలాన విద్యార్థులకు ఎన్ని మార్కులు వచ్చినది తెలియక కొందరు విద్యార్థులను నిరాశపరించడం జరగుతుంది అదీగాక మార్కుల లిస్టులోతప్పిన, ఎఫ్, అనివ్రాస్తున్నారు ఇక ఈ 'ఎఫ్' అర్థం 'ఓ' దగ్గరనుండి '84' వరకు ఉంది విద్యార్థికి అతప్పిన పాఠ్యాంశములో తన పరిస్థితి ఏమిటో అర్థము చేసుకోవడం అసాధ్యమైపోతుంది. భవిష్యత్తులో తీసుకోవలసిన జాగ్రత్తలకు ఏ రూపములోను సహాయకారిగా లేదు. అందుకోసమని ప్రస్తుతానికి మార్కుల పద్ధతి పునఃప్రవేశపెట్టడం అందరికీ లాభకరము, విజ్ఞత అనిపించుకోవచ్చుకూడాను.

(6) మూడు సంవత్సరముల డిగ్రీ కోర్సులో పరీక్షలు.

మూడు సంవత్సరాల డిగ్రీకోర్సు ప్రత్యేకత ఏమిటో ఇప్పటికీ విద్యావేత్తలకు, సామాన్య ప్రజానీకానికి బోధపడటంలేదు ఈ సమస్య మంచిచెడ్డలను ప్రస్తుతం చర్చించడం మా ఉద్దేశ్యం కాదు. కాని, పరీక్షలు జరుపుతున్న విధానం విద్యార్థికి ఎంతో నష్టదాయకంగా ఉంది ప్రత్యేకంగా సేకర్సులో కలిసిన గ్రూపుసబ్జెక్టులు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతున్నాయి. రెండవ సంవత్సరాంతమున జరుపబడుతున్న ఇంగ్లీషు, తెలుగు, జనరల్ ఎడ్యుకేషన్ పరీక్షలకోసం వెంకట రెండు సంవత్సరాలు తయారుగా పడుచూడాలన్న గ్రూపులు పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరగుతుంది ఇక చివరి సంవత్సరములో హడావిడిగా పోర్షన్లు పూర్తిచేయడం విద్యార్థులు అన్ని ఒకేసారిగ జీర్ణించుకోలేక పోవటము జరుగుతుంది. తత్ఫలితంగా ఎక్కువమంది విద్యార్థులు తప్పిపోవడం చాలా హాస్యాస్పదమైనది. అందుకోసం ఈ పరీక్షలు ప్రస్తుత పద్ధతిలో కాకుండా మూడు సంవత్సరాలలోను ఏదో కొన్ని పాఠ్యాంశాలలో జరుపడం ఎంతో లాభదాయకంగాను శాస్త్రబద్ధంగాను ఉంటుంది.

ఈ పై సమస్యలు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థులు వెంటో కలవరపరుస్తున్నాయి. అందుకోసం విశ్వవిద్యాలయ అధికారులు తక్షణం ఈ క్రింది చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

(1) రోజుకు ఒక్కటే పరీక్ష ఉండాలి. (2) గ్రూపు సబ్జక్టులలో విడివిడిగా ఉత్తీర్ణులు కావడానికి అవకాశము ఇవ్వాలి. (3) పి యు. సి. కోర్సులో 'హ్యూమన్ ఎఫేర్ మెంట్సు' రద్దుకావాలి (4) మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులో జనరల్ ఎడ్యుకేషన్ పరీక్ష రద్దు చేయాలి. (5) గ్రేడులపద్ధతి స్థానే మార్కుల పద్ధతి ప్రవేశపెట్టాలి. (6) మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులో జరిపే పరీక్షలు ప్రతి సంవత్సరం చివర కొన్ని పరీక్షలచొప్పున జరపాలి

మాతృభావంలో విద్యాబోధన జరపడానికి ప్రాథమికచర్యలు తీసుకోవాలి

ఈ పైకోర్కెలను బలపరుస్తూ ఉపాధ్యక్షునికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థులు సంతకాలు పెట్టి విద్యార్థులందరిని కోరుతున్నాము ఆయా కళాశాలల్లో విద్యార్థుల సంఘాలకు నాయకత్వం వహిస్తున్న విద్యార్థిసోదరులు చొరవతీసుకొని విద్యార్థులను పైకర్తవ్యాల సాధనకోసం సమీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.



ఢిల్లీలో మేజర్ గగారిన్‌కు పౌరసన్మానం

అసెంబ్లీ టిక్కెట్లు కోసం ఎగబడేవారు

ప్రధాని నెహ్రూ నిరసన

భూదేవాడ్, (యు. పి) డిసెంబరు 8

కేంద్ర, రాష్ట్ర శాసనసభల సభ్యత్వానికి టిక్కెట్లకోసం ఎగబడుతున్న వారిని ప్రధాని నెహ్రూ నేడిక్కడ నిరసించారు. సభ్యత్వాలకు ఆటే ప్రాధాన్యం ఇవ్వబడదని అయన ప్రజలను కోరారు.

ఆయన నిలా అన్నారు

పార్లమెంటు, అసెంబ్లీసీట్ల టిక్కెట్లకోసం ఇటీవల అనేకమంది ఎగబడటం జరుగుతోంది శాసన సభలు ముఖ్యమైన పనిని నిర్వహించితలసివున్నమాట నిజమే. అయితే దేశానికి సేవచేయడానికి యితర ముఖ్య రంగాలున్నాయనే విషయాన్ని చాలమంది మరచిపోతున్నారు.

నా ఉద్దేశ్యంలో ఒక కంటెనను నిర్మించే ఇంజనీయర్, లేబరేటరీలో పనిచేసే ఒక శాస్త్రజ్ఞుడు ఒక్కొక్కప్పుడు రాజకీయాల్లోవున్న వారికంటే ముఖ్యమైనపనిని నిర్వహిస్తాడు.

ఉద్యోగాలు, పార్టీ టిక్కెట్లు కోసం ఎగబడటంకంటే పరిశ్రమల ద్వారా, వ్యవసాయంద్వారా దేశసంపదను అభివృద్ధి చేయడానికి ప్రయత్నించడం అవసరమని నా సలహా.

అధికార వికేంద్రీకరణఆవశ్యకతను గురించి శ్రీ నెహ్రూ నొక్కి చెప్తూ ఇందుకు పంచాయితీరాజ్యం చాల ముఖ్యమైన దన్నారు

పరాయిరాష్ట్రాల్లో ఉన్న ఆంధ్ర కంపెనీల ప్రధాన కార్యస్థానాలు

స్వరాష్ట్రానికి తరలించడం అవసరమని శాసనసభ్యులు శ్రీ పిల్లలమర్రి స్పష్టీకరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 4

పరాయి రాష్ట్రాల్లో ఉన్న ఆంధ్ర కంపెనీల ప్రధాన కార్యస్థానాలను స్వరాష్ట్రంలోకి తరలించడం అవసరమని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడు శాసనసభలో సూచించారు

కాన్ట్రాక్టింగ్ చట్టం సవరణ బిల్లుపై నేడు చర్చ ప్రారంభిస్తూ వుయ్యూరు పంచదార ఫ్యాక్టరీ, ఆంధ్ర సిమెంటు కంపెనీ, మొదలైన కంపెనీల ప్రధాన కార్యస్థానాలు మద్రాసులో ఉండటంవలన అనేక రకాల సమస్యలు ఆంధ్రాకు రాకుండా మద్రాసు రాష్ట్రానికి పోతున్నాయనీ, అవిధంగా ఆంధ్ర రాష్ట్రం ఆర్థికంగా నష్టపడుతుందనీ అన్నారు. ప్రధాన కార్యస్థానాలను ఆంధ్రకు తరలించేటట్టు చూడటం అవసరమని అన్నారు

ఓబ్రిన్ ప్రకటనపై "న్యూయార్క్ టైమ్స్" వ్యాఖ్య

న్యూయార్క్, డిసెంబరు 8

కాంగోలో బ్రిటన్, ఫ్రాన్స్‌లపై కాటంగాలో పనిచేసిన మాజీ విరాస ప్రతినిధి డాక్టర్ ఓబ్రిన్ చేసిన విమర్శనపై "న్యూయార్క్ టైమ్స్" వ్యాఖ్యానించింది. ఆ వ్యాఖ్యలో ఆ పత్రిక ఇలా వ్రాసింది.

"ఓబ్రిన్ ఈ సందర్భంలో ఫలానా ఫలానా పేర్లు చెప్పకపోయినా, కాంగోలో విరాస కార్యకలాపాల సందర్భంలో గతంలో అంగ్లో-ఫ్రెంచి ఒత్తిడికి తదితర విరాస కార్యదర్శి వర్గ అధికారులు కూడా గురైనారని అయన స్పష్టం చేసినప్పుడు అయన దృష్టిలో భారతదేశానికి చెందిన శ్రీ రాజేశ్వర్ దయాళ్ కూడా వుండి వుండాలి."

డాక్టర్ ఓబ్రిన్ ప్రకటన ఇక్కడ దౌత్యవర్గాలకు అతనిపాఠంలా తప్పించడం కాంగోలో బ్రిటన్ - ఫ్రాన్స్‌ల ఒత్తిడి పని చేస్తోందన్న విషయానికి ఓబ్రిన్ చెప్పినదానితో తమలో చాలమంది ప్రయిటు గా అయితే అంగీకరిస్తాం అని ఒక విరాస అధికారి చెప్పినట్లు "న్యూయార్క్ టైమ్స్" వ్రాసింది. అయితే ఆ అధికారి పేరును ఆ పత్రిక వెల్లడించలేదు.

బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి వ్యాఖ్య

కాంగోలో తన కార్యకలాపాలను బ్రిటన్ అడ్డుకున్నదని, తనను తొలగించడానికి విరాసపై బ్రిటన్ ఒత్తిడి తెచ్చిందని కాటంగాలో పనిచేసే రాజీనామా యిచ్చిన విరాస ప్రతినిధి డాక్టర్ ఓబ్రిన్ చేసిన ప్రకటనపై బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి వ్యాఖ్యానిస్తూ యిలా అన్నారు.

విరాస కార్యదర్శివర్గానికి చెందిన ఒక అధికారి రాజీనామా యివ్వడం, అందుకు గల కారణాలూ అవన్నీ విరాస కార్యదర్శికి సంబంధించిన విషయాలు కాన కాటన్పై బ్రిటిష్ ప్రభుత్వం వ్యాఖ్యానించజాలదు.

కాంగోకు బ్రిటన్, ఫ్రాన్సుల ద్రోహం

గ్రంథం ప్రచురిస్తానని ఓబ్రిన్ ప్రకటన

కేంబ్రిడ్జ్, డిసెంబరు 8

కాటంగాపై విరాస తీర్మానాలను అమలుపరచకుండా అడ్డుకుంటూ బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియంలు అవలంబించిన చర్యలను వివరంగా ఒక గ్రంథం వ్రాస్తున్నానని, డాక్టర్ కోనార్ ఓబ్రిన్ తెలియజేశారు.

ఓబ్రిన్ కాటంగాలో విరాస ప్రతినిధిగా పనిచేశారు. నిన్నరాత్రి రాజీనామా ఇచ్చారు. ఓబ్రిన్ ఇక్కడ తన స్నేహితుని ఇంట బసచేశారు. రేపు న్యూయార్క్ వెళ్ళబోతున్నట్లు, సంగతి కారంగాని పత్రికాగోష్ఠిలో ప్రసంగించుతారు.

కాంగోలో తిక్కలు లేక నిజమైన కారణాలేమిటో తన రాజీనామా ప్రపంచదృష్టికి తెస్తుందని ఓబ్రిన్ అన్నారు.

అదేలాగు, కాటంగా అధిపతి మోయిజ శత్రువులను ఏర్పర్చే నిమిత్తం నేడు బెల్జియంలో బెల్జియన్ కాంగోకు సంబంధించిన ఒక పుస్తకం విడుదలచేశారు. ఈ పుస్తకం ప్రకారం కాటంగా అధిపతి మోయిజ బెల్జియన్ కాంగోలో ఉండటంవలన అనేక రకాల సమస్యలు ఆంధ్రాకు రాకుండా మద్రాసు రాష్ట్రానికి పోతున్నాయనీ, అవిధంగా ఆంధ్ర రాష్ట్రం ఆర్థికంగా నష్టపడుతుందనీ అన్నారు. ప్రధాన కార్యస్థానాలను ఆంధ్రకు తరలించేటట్టు చూడటం అవసరమని అన్నారు

బ్రిటన్‌లో కాటంగా లాబీ

బ్రిటిష్ కంపెనీచే షోంబే తరపున ప్రచారం

వాషింగ్టన్, డిసెంబరు 8

బ్రిటన్‌లో "కాటంగాలాబీ" కి ప్రచారం చేసిపెట్టే కార్యక్రమాన్ని పబ్లిక్‌రిలేషన్స్ ఒక బ్రిటిష్ కంపెనీ చేపట్టిందని లండన్ నుండి వెలువడే "అబ్జర్వర్" అనే ప్రసిద్ధ పత్రిక నేడు వెల్లడించింది.

ఈ కంపెనీ కాటంగాకు సంబంధించిన వార్తలను, వ్యాఖ్యలను ప్రచురించేందుకై "కాంగో-ఆఫ్రికా" అనే ఒక పక్ష పత్రికను ప్రచురిస్తున్నది.

టాంగనికాలో ఆస్తి పాస్తులున్నవారి కోసం ప్రధానంగా ఈ పత్రిక నిర్వహించబడుతున్నది. దీనికి కన్సర్వేటివ్ పార్టీలోని 'మాయిజ్ గ్రూపు'కు నాయకుడైన కాప్టెన్ కాటన్ బాస్ అధ్యక్షుడు.

ఈ పత్రిక కాంగో, అంగోలా దేశాల మనుష్యులకు ప్రత్యేక ప్రాముఖ్యమిస్తుంది పోంటేరు బలపరచడం, అదేలా ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం, విరాసను తీవ్రంగా విమర్శించడం చేస్తున్నాము.

(1) రోజుకు ఒక్కటే పరీక్ష ఉండాలి. (2) గ్రూపు సబ్జక్టులలో విడివిడిగా ఉత్తీర్ణులు కావడానికి అవకాశము ఇవ్వాలి. (3) పి యు. సి. కోర్సులో 'హ్యూమన్ ఎఫేర్ మెంట్సు' రద్దుకావాలి (4) మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులో జనరల్ ఎడ్యుకేషన్ పరీక్ష రద్దు చేయాలి. (5) గ్రేడులపద్ధతి స్థానే మార్కుల పద్ధతి ప్రవేశపెట్టాలి. (6) మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులో జరిపే పరీక్షలు ప్రతి సంవత్సరం చివర కొన్ని పరీక్షలచొప్పున జరపాలి

11 మంది విరాస సైనికుల పత్తా తెలియనిస్థితి

ఎలిజబెత్విల్లీ, డిసెంబరు 8

గతరాత్రి యిక్కడ విమానాశ్రయంలో జరిగిన ఘర్షణల అనంతరం నేటి ఉదయం ఇక్కడ 11 మంది విరాస సైనికుల పత్తా తెలియడంలేదని ఇక్కడ విరాస కార్యాలయ ప్రతినిధి స్మిత్ నేడు ప్రకటించారు. పత్తా తెలియకుండా పోయిన సైనికుల్లో 7 గురు స్వీడిష్‌వారు, ఇద్దరు నార్వేజియన్లు, ఒకరు ఇటాలియన్ సైనికులు, మరొకరు అర్జెంటైనాకాని.

ఈ సైనికులు ఖైదీలుగా వున్నారని కాటంగా విదేశాంగ మంత్రి కింబా విరాసకు తెలిపినట్లు విరాస ప్రతినిధి చెప్పారు. ఈ సైనికులను విడిపించడానికి ప్రయత్నిస్తున్నామని కూడా కింబా తెలిపారట.

ఇదిలావుండగా 20మంది కాటంగా సైనికులు కూడా జాడతెలియకుండా పోయినట్లు విదేశాంగ మంత్రి కింబా తెలిపారు. కాటంగా రాజధాని ఎలిజబెత్విల్లీలో ఉద్రిక్త పెరుగుతూ వుందనీ, పరిస్థితి తరచు తుపాకీ కాల్పులు వినబడ్డాయనీ అధికార వార్తలు. గతరాత్రి ఘర్షణల కంతకూ విరాసకే బాధ్యత అని కింబా ఆరోపించారు. తన శత్రువర్యులు రెచ్చగొట్టడాన్ని విరాస సమర్థించుకోలేకపోతోందని విమర్శించారు.

ఇదిలావుండగా గత రాత్రి పోరాటంలో భారత సైనికులకు పట్టుబడ్డ 47 మంది కాటంగా పోలీసులను విరాస ప్రతినిధి స్మిత్ కాటంగా అధికారులకు అప్పగించారు.

మాజీ ఫ్రెంచి కాంగో అధిపతి లియోపాల్డ్‌విల్లీ ప్రయాణం

మాజీ ఫ్రెంచి కాంగో అధిపతి పాల్ బ్యాయూలో కాంగో ప్రధాని లియోపాల్డ్‌విల్లీకి బయల్దేరి వెళ్ళినట్లు తెలుస్తోంది.

కెన్నెడీ కాకమ్మకథ

ఇజ్వెస్తియా వ్యాఖ్య

మాస్కో, డిసెంబరు 8

సోవియట్ యూనియన్, యావత్ప్రపంచాన్ని కమ్యూనిజం మరుగుజేయగోరుతున్నదని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ చేసిన ఆరోపణ కేవలం కాకమ్మకథ అని సోవియటు ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" నేటి రాత్రి వ్యాఖ్యానించింది

పశ్చిమ జర్మనీ నుండి తూర్పుజర్మనీ మీదుగా పశ్చిమ బెర్లిన్‌కుపోయే మార్గాలపై అంతర్జాతీయ అజమాయిషీ ఏర్పడాలన్న కెన్నెడీసూచన తూర్పు జర్మనీకి అవమాన కరమైన పద్ధతి కాగలదనికూడ "ఇజ్వెస్తియా" అభివర్ణించింది

"ఇజ్వెస్తియా" సంపాదకుడు అలెక్సీ అడ్జుబాయ్ కిచ్చిన ఇంటర్వ్యూలో కెన్నెడీ చేసిన ప్రకటనకు సమాధానంగా నేడు "ఇజ్వెస్తియా" మూడు కాలాల వ్యాసాన్ని ఒకటి ప్రకటించింది.

లావోస్ త్రైనాయక సమావేశం

వియంతియానేలో బుధవారం జరగాలని ఫోమా

వియంతియానే, డిసెంబరు 8

బుధవారంనాడుకాని క్కడ లావోస్‌లోని మధ్యస్థదేశాయకుల (పొతన్నా ఫోమా, పొఫానోవాంగ్, బౌనోంలు) సమావేశం ఏర్పాటు చేస్తున్నామని లావోస్ తటస్థ ప్రధాన మంత్రిగా నున్నదంబడ్డ పొతన్నా ఫోమా మిత్రవాద వర్గనాయకుడూ విదేశ ప్రభుత్వ ప్రధానీ అయిన బౌనోంకు తెలియజేశారని నే దిక్కడ తెలిసింది.

ఈ సమావేశం జరగడానికి వీలుగా రక్షణ కోసం వియంతియానే జిల్లాను తటస్థ ప్రాంతంగా ప్రకటించాలని, సమావేశ హాలులో రక్షణగా అంతర్జాతీయ అజమాయిషీ సంఘం సహకరించాలని కూడా ఫోమా సూచించారు.

కిష్టడీలో మృతి

కర్నూలు, డిసెంబరు 8

అనంతపురంజిల్లా తాడిపత్రి పోలీస్ స్టేషనులో ఒక వ్యక్తి పోలీస్ కస్టడీలో వుండగా మరణించినట్లు రూఢిగా తెలుస్తున్నది.

కడపజిల్లా జమ్మలమడుగుతాలూకా యాపరాల గ్రామ నివాసి మూలాబోయ నరసింహులు అను మారుడు పెద్దనరసింహులు అనేవ్యక్తిపై పోలీసు కేసు వుండటం అతనిని నవంబరు 27 న తాడిపత్రి పోలీసులు హెడ్‌కానిస్టేబుల్ ఎరుకల నారాయణప్ప, కానిస్టేబుల్ వడ్డే బాలన్నలు అరెస్టు చేసి తీసుకొని వచ్చినారట కాని డిసెంబరు 2వ తేదీన ఉదయం 6 గంటలకల్లా తిప్పారెడ్డి పల్లెకు పోయే రస్తాలో రైల్వే కిమ్మీలపై పెద్దనరసింహులు శవం పరుండి చెట్టుబడివుంది.

చనిపోయిన వ్యక్తి తండ్రి సర్కిల్ యిన్‌స్పెక్టర్‌కు, జిల్లా కలెక్టర్‌కు తంతు లిచ్చుకొన్నాడు ఈ విచిత్రమరణంపై ప్రజల్లో తీవ్రమైన సంచలనం, గుసగుసలు బయలుదేరాయి. ప్రజలప్రాణాలకు విలువ ఏమైనావుంటుందా అని భయభీతులు వ్యాపించివున్నాయి.

ఇంకా బ్రిటిష్ ముద్రా?

రాజమండ్రి, నవంబరు 29

రాజమండ్రి పోస్టుడిపార్టుమెంటు ఆఫీసులో తమ ముద్రగా బ్రిటిష్ రాజకిరీటం గుర్తుగల సీలును ఉపయోగిస్తున్నారు. (వి వి.)